

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**Voice of the leader**

కరెంట్ కోతలతో జగన్ ప్రభుత్వం ప్రజలను అనేక కష్టాలు పెడుతోంది. కరెంట్ లేక ప్రజలు ఈ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారు. డబ్బు సంపాదన తప్ప వైసీపీ నేతలకు మరో పని లేదు. నాలుగేళ్లలో రూ.40వేల కోట్లు దోచు కున్నారు. ఇసుక దొరక్క పేదలు ఇళ్లు కట్టుకోలేక పోతున్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఉచితంగా ఇసుక ఇచ్చేవాళ్లం. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోం. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2752.7 కి.మీ.**

2-9-2023 నడిచిన దూరం: **22.4 కి.మీ.**

# రాష్ట్రంలో గాలి మారింది...

## తెలుగుదేశం గెలుపు ఖాయం: చంద్రబాబు

- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ ఇంటికే
- అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచం
- భవిష్యత్‌కు గ్యారెంటీలో ప్రతి ఇంటికి పథకాల హామీ పత్రం
- యువగళం గ్రాండ్ సక్సెస్... సైకిల్ ఇక అన్ స్టాపబుల్
- ఎన్నికల సమయంలో నాపై ఆరోపణలు మామూలే

2



## అర్థమైందా సైకో జగన్‌రెడ్డీ!

### జగన్‌పై రజనీ డైలాగులతో చంద్రబాబు పంచ్‌లు

సినీనటుడు రజనీకాంత్ డైలాగ్‌ను..ప్రస్తావిస్తూ కరెంట్ బాదుడుపై చంద్రబాబు విమర్శలు చేశారు. "ఈ రోజు చెపుతున్నా.. కరెంట్ కోతలు లేని చోటు లేదు. కరెంట్ బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్టని నోరు లేదు. ఈ రెండు జరగని ఊరే లేదు. అర్థమైందా సైకో జగన్‌రెడ్డీ అంటూ చంద్రబాబు రజనీకాంత్ డైలాగ్‌లతో వైసీపీ ప్రభుత్వంపై పంచ్‌లు కురిపించారు.

# సైకో పాలనలో దేశంలోనే నెం.1 బాదుడు!



రాష్ట్రంలో జలగన్న బాదుడుకు కులం, మతం, ప్రాంతీయ విభేదాలు లేవు. ఇది ఉంగుటూరు శివార్లలోని ఓ పెట్రోలు బంకు. ఇక్కడ లీటరు పెట్రోలు రూ.112 రూపాయలు, డీజిల్ రూ.99గా ఉంది. దేశం మొత్తమ్మీద అత్యధిక పెట్రోలు ధరలు ఏపీలోనే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా చెప్పినా ఈ దున్నపోతు ప్రభుత్వానికి ఏ మాత్రం సిగ్గూ,లజ్జాలేదు. ఇంటిపన్నులు, విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు ధరల బాదుడుతో జనం నడ్డివిరిస్తున్న అరాచక పాలనలో బాధితు లుగా మారిన 5కోట్ల మంది ప్రజలనోట... ఇప్పుడు విన్పిస్తున్న ఒకే ఒక మాట "సైకో పోవాలి - సైకిల్ రావాలి".

- నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

**పేదరికం నుంచి బీసీలను బయటకు తేవడమే మా లక్ష్యం!** 6

## లోపలి పేజీల్లో..

జమిలి ఎన్నికల కమిటీలో అమిత్ షా, అధీర్ రంజన్ చౌదరి 4

ప్రభుత్వ చేతగానితనం వల్లే విద్యుత్ కోతలు: వర్ల 8

ఏపీకి పట్టిన గ్రహణం జగన్: కళావెంకట్రావు 9

వైద్య విద్యతోనూ వ్యాపారమా జగన్‌రెడ్డీ: ఎమ్మెల్యే డోలా 9

## జయహో ఆదిత్య!

- రాకెట్ నుంచి విడిపోయిన ఆదిత్య ఎల్-1 విజయవంతంగా కక్ష్యలోకి
- ప్రయోగం సక్సెస్ అయిందన్న ఇస్రో ఛైర్మన్

4

## ఒకప్పుడు మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రం ఇప్పుడు అంధకారంలో: చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరా పరిస్థితిపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతర కరెంటు కోతలకు నిరసనగా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయటంలో పాలకులు విఫలమయ్యారు. ఒకప్పుడు మిగులు విద్యుత్‌తో ఉన్న రాష్ట్రం ఇప్పుడు అంధకారంలో కూరుకుపోయి, తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం బాధాకరమని ట్విట్టర్‌లో చంద్రబాబు పేర్కొన్నారు.

### ఫ్లాష్‌లైట్‌ల వెలుగులో రోగులకు చికిత్స

కురుపాం ఆసుపత్రిలో కరెంటు కోతల కారణంగా ఫ్లాష్‌లైట్‌ల వెలుగులో రోగికి వైద్యులు చికిత్స అందించిన దృశ్యాలు చూసి ఆందోళనకు గురయ్యా. కరెంటు కోతల కారణంగా అన్ని రంగాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. గృహాలు, వ్యవసాయం, పరిశ్రమలతో సహా వివిధ రంగాలు దారుణంగా ప్రభావితమవుతున్నాయని మరో ట్వీట్‌లో చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో గాలి మారింది...

## తెలుగుదేశం గెలుపు ఖాయం: చంద్రబాబు



అమరావతి: ప్రజల్లో మార్పు ప్రారంభమైంది.. రాజకీయ గాలి ఏ విధంగా ఉందో రాష్ట్రంలో స్పష్టంగా అర్థం అవుతోంది.. మన విజయాన్ని ఎవరూ ఆపలేరని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. కాకినాడలో శనివారం జరిగిన తెలుగు దేశం పార్టీ జోన్ 2 సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు సభకు హాజరైన ప్రతినిధులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం మొదలు పెట్టినా గ్రాండ్ సక్సెస్ అవుతోందన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బ్రహ్మాండంగా విజయవంతం అయ్యాయి. ఏ ఎన్నికలు జరిగినా మనము గెలుస్తున్నాం. 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడుకు మూడు మనమే గెలిచాం. ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో కూడా తెలుగుదేశం గెలిచింది. 30 ఏళ్ల నుంచి గెలవనిచోట కూడా గెలిచింది. ప్రజల్లో మార్పు ప్రారంభమైంది. టీడీపీ జైత్ర యాత్ర మొదలైంది. దళితులు, బీసీలు పెద్ద ఎత్తున మనకు మద్దతు పలుకుతున్నారు. గతంలో మనకు 23 సీట్లు వస్తే హేళన చేశారు. ఇప్పుడు దేవుడి స్క్రిప్ట్ మారింది. రేపు ఏ ఎన్నికలు పెట్టినా గెలిచేది తెలుగుదేశమేనని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

రాష్ట్రాన్ని రివర్స్ లో నడిపించి సర్వనాశనం చేశారు. రాష్ట్రంలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు..ఎవరూ సంతోషంగా లేరు. నా రాజకీయ జీవితంలో ఇంత నీచమైన పాలన ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రంలో నిత్యావసరాలు మండిపోతున్నాయి. కందిపప్పు కేజీ రూ.200 అయ్యింది.

ఇసుక, మద్యం, కరెంటు చార్జీలతో ప్రజల రక్తాన్ని తాగుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై కేసులు, వేధింపులు. కాకినాడలో దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. ప్రశాంతమైన కోనసీమలో కూడా అరాచకాలు సృష్టించారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయ్యింది. వీటన్నిటిపైనా ప్రజల్లో చర్చ జరగాలని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ వస్తే కలిగే లబ్ధిని ప్రజలకు వివరించాలి

మనం 'బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ' అనే కార్యక్రమం మొదలు పెట్టాం. 45రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. బాదుడే బాదుడుతో ప్రజలపై పడిన భారాన్ని వారికి వివరిస్తూనే, మనంవస్తే ఏం కలిగే లబ్ధి కూడా వారికి చెప్పాలి. 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ భారీగా పెంచాం. 200 రూపాయల పెన్షన్‌ను 2 వేలు చేశాం. ఉద్యోగులకు 42శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. రైతన్నల కోసం లక్షన్నర రుణమాఫీ చేశాం. ఒకే దఫాలో రూ.50 వేలు మాఫీ చేశాం. రైతులకు సబ్సిడీలు ఇచ్చాం. అన్న క్యాంటీన్‌లు పెట్టాం. పెళ్లి కానుక అందించాం. ఆపథకాలు అన్నీ జగన్ రాగానే రద్దుచేశాడు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఇవన్నీ గ్రామాల్లో చర్చించాలి. మనం చేసిన పనులు, జగన్ చేసిన నష్టం... మళ్లీ మనం వచ్చిన తరువాత మనం అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించాలి. అన్నీ ఆలోచించి మహాశక్తి కార్యక్రమం ప్రకటించాం. మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఏడాదికి రూ.15000 ఆర్థిక సాయం చేస్తాం. పథకం అమలులో ఎలాంటి కోతలు ఉండవు. నా సంతకంతో ఒక అగ్రిమెంట్ ఇస్తున్నాం.చెప్పిన మాటపై నిలబడే పార్టీ తెలుగుదేశంపార్టీ. మద్యపాన నిషేదం అని నాడు మాటలు చెప్పిన జగన్... ఇప్పుడు ఏం చేస్తున్నాడు. మనం ఇలా మాట మార్చం. అడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందజేస్తాం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చిన తరువాత పీ-4 విధానంతో పేదరికం పోగొడతాం. దీపం పథకం ప్రారంభించింది నేనే. మళ్లీ దీపం పథకం కింద మూడుసిలిండర్లు ఉచితంగా ఇస్తాం. అవసరంఅయితే నాలుగో సిలిండర్ కూడా పేద వర్గాలకు ఇచ్చే ఆలోచన చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. దేశానికి అన్నం పెట్టే గోదావరి జిల్లాలు నేడు సాగు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. 50 నుంచి 80శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. 35 లక్షల ఎకరాల్లో పంటల సాగు తగ్గిపోయింది. టీడీపీ హయాంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. 5.13 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. నేడు రాష్ట్రంలో పట్టభద్రుల్లో నిరుద్యోగం 35శాతానికి చేరుకుంది. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత యువగళం కింద నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాలైన బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగన్‌కు విధ్వంసం తప్ప మరేమీ తెలీదు

ఐదేళ్లలో చిన్న రోడ్డు వేయలేని సైకో సీఎం... మూడు రాజధానులు కడతాను అంటున్నాడు. మూడు రాజధానులు అని ప్రజల్ని నమ్మించి, అసలు రాజధానే లేకుండా చేశాడు. జగన్‌కు విధ్వంసం తప్ప మరేమీ తెలీదు. నాడు ఇరిగేషన్‌పై రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టాం. అనేక ప్రాజెక్టులు పూర్తిచేశాం. పట్టిసీమ కట్టి ఇటుకోస్తాకు... అటు సీమకు నీళ్లు ఇచ్చాం. తెలుగు దేశం అధికారంలో ఉండి ఉంటే రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేవాళ్లం.



భవిష్యత్‌లో పోలవరం పూర్తి చేసి మూడు పంటలకు నీళ్లు ఇస్తాం. నదుల అనుసంధానం చేసి ఉంటే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చునని చంద్రబాబు వివరించారు.

### ఇసుకలోనే రూ.40 వేల కోట్ల దోపిడీ

రాష్ట్రంలో ఇసుకాసురులు తయారయ్యారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక దొరుకుతుందా? మన హయాంలో ఉచితంగా ఇసుక ఇచ్చాం. ఉచితఇసుకతో పలు వర్గాల ప్రజలు బతికారు. జీవనోపాధి లభించింది. నేడు ప్రభుత్వ ఇసుక దోపిడీ వల్ల 40లక్షల మంది నిర్మాణ రంగ కార్మికులు రోడ్డున పడ్డారు. జిల్లాల వారీగా రీచ్‌లు పంచుకొని ఇసుక దోపిడీ చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇసుక మాఫియాకు డబ్బులు కట్టలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగున్నరేళ్లలో ఇసుకలోనే రూ.40వేల కోట్లు వైసీపీ నేతలు దోచుకున్నారు. అందుకే మనం ఇసుక సత్యాగ్రహం అని పిలుపునిచ్చామని చంద్రబాబు చెప్పారు.

### ఒకపక్క ఛార్జీల బాదుడు.. మరో పక్క ఎడాపెడా కోతలు

రాష్ట్రంలో ఒకపక్క కరెంట్ ఛార్జీలతో బాదుతున్నారు. మరో పక్క రాష్ట్రంలో ఎడాపెడా కరెంట్ కోతలు విధిస్తున్నారు. మన హయాంలో కరెంట్ ఛార్జీలు పెంచలేదు. జగన్ 8 సార్లు ఛార్జీలు పెంచి బాదేశాడు. రోజుకో పేరు పెట్టి....నాడు 200 వచ్చే బిల్లును ఇప్పుడు వెయ్యి చేశాడు. ఈ రోజు హామీ ఇస్తున్నా. అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇస్తాను అని. మద్యనిషేధం అన్నాడు.... మద్యం రేట్లు పెంచి జగన్ దోచుకుంటున్నాడు. జగన్ ను మళ్లీ నమ్మితే రూ.400 కరెంట్ బిల్లు రూ.4 వేలు అవుతుంది....60 రూపాయల మందు బాటిల్ 500 అవుతుంది. ప్రజలు అప్రమత్తం గా ఉండాలని చంద్రబాబు హెచ్చరించారు.

### ఓటుపై అప్రమత్తంగా ఉండాలి

వచ్చే ఎన్నికల్లో మనం అప్రమత్తంగా ఉండాలి... ఓట్లు ఇప్పటి నుంచే చెక్ చేసుకోవాలి. జగన్ ఎక్కడో ఆఫీస్ పెట్టి మనకు పడే అవకాశం ఉన్న ఓట్లు తీసేస్తున్నాడు. యువగళం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఇక సైకిల్ ఆగే ప్రసక్తే లేదు. సైకిల్ అన్ స్టాపబుల్. ఇక బ్రేకులు వేసే అవసరం లేదు. దూసుకుపోవడమే. ప్రతి నియోజకవర్గం నుంచి సైకిల్ అసెంబ్లీకి రావాలి. తప్పుడు పార్టీ వైసీపీ. ఎన్నికల సమయంలో ప్రతి సారీ నాపై ఆరోపణలు చేస్తారు. ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నమే చేస్తున్నారు. అలాంటి వాటికి ఆధారాలు చూపాల్సిన అవసరమే లేదు. జగన్ పని అయిపోయింది. జగన్ ఇంటికి పోవడం ఖాయమని చంద్రబాబు అన్నారు.

---

## నిండైన తెలుగుదనానికి ప్రతిరూపం హరికృష్ణ: చంద్రబాబు



అమరావతి: దివంగత నేత నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. సినీ రాజకీయ రంగాలలో ఎంతోమందికి ఆత్మీయుడిగా... ప్రజా బంధువుగా... నిండైన తెలుగుదనానికి ప్రతిరూపంగా తెలుగువారి అభిమానాన్ని పొందిన నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా ఆయనతో నాకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ... హరికృష్ణ స్మృతికి నివాళులర్పిస్తున్నాను.. అని ట్విట్టర్‌లో చంద్రబాబు పేర్కొన్నారు.

## హరి మావయ్య నాకు నిత్య స్ఫూర్తి: లోకేష్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా హరికృష్ణకు నివాళులర్పించారు. హరి మావయ్య జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్ల ముందు కదిలాయి. వెండితెరపై తన నటనతో అభిమానులకి ఆరాధ్య నటుడైన హరి మావయ్య డేరింగ్ పొలిటీషియన్. అలంకరించిన పదవులకే వన్నె తెచ్చిన ఆయన నాకు నిత్య స్ఫూర్తి అని ట్విట్టర్‌లో లోకేష్ పేర్కొన్నారు.

## 108 కాల్ సెంటర్ సిబ్బందిపై మంత్రి విడదల రజని ఓఎస్డీ దాడిని ఖండిస్తున్నాం

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

అమరావతి: అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు రక్షించే 108కాల్ సెంట ర్ సిబ్బందిపై మంత్రి విడదల రజని ఓఎస్డీ మధుసూదనరెడ్డి దాడి చేయడాన్ని శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అన్న మయ్య జిల్లాలో 108కాల్ సెంటర్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై శుక్రవారం జరిగిన దాడికి నిర సనగా దాదాపు 15నిమిషాల పాటు సేవ లు నిలిపివేశారు. ఈ సమయంలో ఎవరి కైనా ప్రమాదం జరిగి వాళ్లు కాల్ సెంటర్ కి ఫోన్‌చేసి ఉంటే పరిస్థితి ఏంటి? అనవస రపు భావోద్వేగాలతో ప్రజల ప్రాణాలతో ఆటలాడవద్దు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తేపై స్థాయివారికి ఫిర్యాదు చేయాలి గానీ, ఇలా దురుసుగా ప్రవర్తిం చడం సిగ్గుచేటు. 108, 104లో కాల్ సెం టర్లలో అన్ క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నారని ఎన్నిసార్లు ఫిర్యాదులు వచ్చినా ఇంత వరకు పట్టించుకోలేదు. తనశాఖలో ఇంత జరు గుతున్నా మంత్రి విడదల రజని మాత్రం దీనిపై నోరెత్తకపోవడం హేయం. మధు సూదన్‌రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలే దని శనివారం ఒక ప్రకటనలో రాంగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు.



# ఉంగుటూరు నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం

**యువనేతకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం | నేడు గణపవరం బహిరంగసభలో ప్రసంగించనున్న లోకేష్**





యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉంగుటూరు నియోజకవర్గంలో దుమ్మురేపింది. గోపాలపురం నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన యువగళం పాదయాత్ర శనివారం ఉదయం నీలాద్రిపురం శివార్లలో ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఏలూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు, ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉంగుటూరు ప్రజలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. లోకేష్ పై పూలవర్షం కురిపించి, భారీ గజమాలలతో సత్కరించారు. దారిపొడవునా మహిళలు హారతులు పడుతూ యువనేతను స్వాగతించారు.

ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంచుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే పథకాలను లోకేష్ వివరించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు భారంగా మారాయంటూ వివిధ వర్గాల ప్రజలు తమ గోడు విన్పించారు. మరికొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలను తగ్గించి ఉపశమనం కలిగిస్తుందని భరోసా ఇచ్చారు. దారిపొడవునా దళితులు, తూర్పుకాపులు, ఆక్వారైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేతకు వినతిపత్రాలు సమర్పించారు. ఉంగుటూరు బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. 202వరోజు యువనేత లోకేష్ 22.4 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2752.4 కి.మీ.ల మేర పూర్తయింది. ఆదివారం సాయంత్రం గణపవరంలో జరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు. అనంతరం ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెడతారు.

- ఉంగుటూరు



















# పేదరికం నుంచి బీసీలను బయటకు తేవడమే మా లక్ష్యం!




- బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం
- జగన్ వచ్చాక సబ్ ప్లాన్ నిధుల పక్కదారి, కార్పొరేషన్లు నిర్వీర్యం
- అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా ఆదరణ పథకం కింద పనిముట్లు
- దోబీఘాట్లపై రజకులకు, చెరువులపై మత్స్యకారులకు హక్కులు
- బీసీలతో ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్

ఉంగుటూరు: బీసీలను పేదరికం నుండి బయటకి తీసుకురావాలన్నదే టీడీపీ లక్ష్యం.. టీడీపీ ఆవిర్భావం తరువాతే బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది.. బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఎన్టీఆర్ అయితే.. వాటిని 34 శాతానికి పెంచింది చంద్రబాబునాయుడు అని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. ఉంగుటూరులో బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్ శనివారం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీల పై 26 వేల అక్రమ కేసులు పెట్టింది. టీడీపీలో ఉన్న బీసీ నాయకుల్ని కేసులు పెట్టి వేధించింది. అమర్నాథ్ గౌడ్ అనే కుర్రాడిని వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా చంపేసారు. అక్కని వేధించిన వారికి ఎదురు తిరిగినందుకు పెట్రోల్ పోసి తగలబెట్టారు. టీడీపీ హయాంలో ఒక్క బీసీ పైన అయినా దాడి జరిగిందా? మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని లోకేష్ చెప్పారు.

### బీసీలకు కీలకపదవులు ఇచ్చాం!

పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసింది టీడీపీ. ఆదరణ పథకం ప్రవేశ పెట్టి కుల వృత్తులను కాపాడాం. టీడీపీ హయాంలో బీసీలకు కీలక పదవులు ఇచ్చాం. బీసీ సబ్ ప్లాన్, కార్పొరేషన్ ద్వారా ప్రతి ఏడాది ప్రతిఏటా రూ. 3 వేల కోట్లు ఖర్చుపెట్టాం. బీసీలకు కీలక పదవులు ఇచ్చి ప్రోత్సహించింది టీడీపీ. జగన్ పాలనలో కీలక పదవుల్లో ఎవరు ఉన్నారో ఒక సారి చూడండి. బీసీలు అంటే బలహీన వర్గాలు కాదు... బలమైన వర్గం అనేది టీడీపీ సిద్ధాంతం. మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతు తెచ్చుకున్నారు. జగన్ వచ్చాక బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16 వేల మందిని పదవులకు దూరం చేశాడు. కుర్చీలు, నిధులు లేని కార్పోరేషన్లు ఏర్పాటుచేశాడు. జగన్ పాలన లో ఒక్క బీసీ కి కూడా రుణం రాలేదు.

### గొర్రెల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తాం!

టీడీపీ అధికారంలోకి వచ్చాక గొర్రెలు కొనడానికి సబ్సిడీ అందజేస్తాం. గొర్రెలకు ఇన్సూరెన్స్ పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. సబ్సిడీతో మందులు, మేత అందిస్తాం. తాగునీరు, మేత కోసం భూములు కేటాయిస్తాం.

గతంలో రజకులకి ఇస్త్రీ పెట్లు, వాషింగ్ మెషిన్‌లు అందించాం. ఈసారి ఉచితంగా విద్యుత్ కూడా అందిస్తాం. టీడీపీ హయాంలో దోబీ ఘాట్స్ అభివృద్ధి చేసాం. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాం. ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే దోబీ ఘాట్లపై రజకులకు పూర్తి హక్కులు కల్పిస్తాం. ప్రతి ఏడాది ఆదరణ పథకం అమలు చేస్తాం. చేతి వృత్తులను కాపాడతాం. కళింగలను రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా. దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఉప కులాల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తాం.

### బీసీ సబ్ ప్లాన్ నిధుల పక్కదారి

జగన్ బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడు. జగన్ పాలనలో సంక్షేమ కార్యక్రమాలకి అయ్యే ఖర్చుని బీసీల ఖాతాలో రాసి మోసం చేస్తున్నారు. జగన్ లా దొంగ లెక్కలు రాసే అలవాటు మాకు లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 217 రద్దు చేస్తాం. చెరువులపై మత్స్యకారులకు హక్కులు కల్పిస్తాం. వేట నిషేధం సమయంలో మత్స్యకారులను ఆదుకుంది టీడీపీ.

బోట్లు, వలలు సబ్సిడీలో అందించాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ మత్స్యకారులకు రద్దు చేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. కొల్లేరుపై ఆధారపడిన వారు పడుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. త్వరలోనే దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల గురించి తెలుసుకున్న తర్వాత పూర్తి స్థాయిలో స్పందిస్తాను. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఓబీసీ లు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తాం.



### బీసీ సామాజికవర్గీయులు మాట్లాడుతూ...

యాదవులకు జగన్ ప్రభుత్వం ఎటువంటి సహాయం చెయ్యడం లేదు. గొర్రెల పెంపకం చేసుకొని బ్రతుకుతున్నాం. గొర్రెలు చనిపోతే ఇన్సూరెన్స్ ఇవ్వడం లేదు. టీడిపి హయాంలో రజకులకి పనిముట్లు ఇచ్చారు. జగన్ ప్రభుత్వం రజక సామాజికవర్గాన్ని పట్టించుకోవడం లేదు. కళింగ కులస్తులకు ఎటువంటి రాజకీయ అవకాశాలు దక్కడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మమ్మలని ఆదుకోవాలి. జగన్ ప్రభుత్వం మత్స్యకారుల పొట్ట కొట్టింది. చెరువులు వేలం పెట్టి మా చెరువులు లాక్కున్నారు. కొల్లేరుపై ఆధారపడిన బీసీలు అన్యాయానికి గురైయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మమ్మల్ని ఆదుకోవాలి.







## ఇస్త్రీ బడ్డీ కార్మికుడితో నారా లోకేష్ మాటామంతీ



ఉంగుటూరు నియోజకవర్గం నారాయణ పురంలో ఇస్త్రీ షాపు నిర్వహిస్తున్న జంపా యల్లయ్యను యువ నేత లోకేష్ కలిసి ఆయన సమస్యలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా యల్లయ్య మాట్లాడుతూ... బొగ్గుల రేట్లు పెరగడంతో అంతంత మాత్రంగానే ఆదాయం వస్తోంది.

బట్టలు ఉతికేందుకు దోబీఘాట్లు కేటాయించడంతో ఇళ్లవద్ద ఉతకడం ఇబ్బందిగా ఉంది. గతంలో వాషింగ్ మిషన్లు ఇచ్చినా కరెంటు బిల్లు బెడద తట్టుకోలేక అవి నిరుపయోగంగా ఉన్నాయి. పెరిగిన కరెంటు బిల్లులు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారాయి. ధరలు అదుపుచేస్తే మాలాంటి వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

### పన్నులను సమీక్షించి, ధరలను అందుబాటులోకి తెస్తాం



రాష్ట్రంలో 51నెలల జగనాసురుడి పాలనలో సామాన్యుడి జీవనం దుర్భరంగా మారింది. గతంలో ఎన్నడూలేని విధంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుడి నడ్డివిరిచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. టీడీపీ అధికారంలోకి రాగానే అన్నిరకాల పన్నులను సమీక్షించి, ధరలను అందుబాటులోకి తెస్తాం. రజకులకు దోబీఘాట్ల నిర్మాణం చేపడతాం, వాషింగ్ మిషన్లున్న రజకులకు విద్యుత్ రాయితీ ఇస్తాం. భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలో ప్రతి ఏటా 3 గ్యాస్ సిలండర్లు ఉచితంగా ఇస్తాం. ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఇచ్చి ఆదుకుంటాం.



## ఈ ప్రభుత్వం సబ్సిడీపై ఒక్క రుణం కూడా ఇవ్వలేదు: సింగరాజుపాలెం దళితులు

గోపాలపురం నియోజకవర్గం సింగరాజుపాలెం దళితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా ఎస్సీ ప్రాంతంలో గత ప్రభుత్వం మొదలుపెట్టిన డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాలేదు..ప్రస్తుత ప్రభుత్వం వాటిని పూర్తి చేయడం లేదు..మీ ప్రభుత్వం వచ్చాక పూర్తి చేయాలి. ఇళ్ల స్థలాలు, పెన్షన్, సబ్సిడీ లోన్లు గత ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ఇచ్చేవారు..కానీ ఈ ప్రభుత్వంలో వైసీపీకి చెందిన వారికే ఇస్తున్నారు. ఎస్సీల శ్మశానంలో నీటిబోరు, షెడ్ నిర్మించాలి. కమ్యూనిటీ హాలు ఎన్టీఆర్ హయాంలో నిర్మించారు..ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తదాని కోసం దరఖాస్తు చేసుకుంటే మాకు సంబంధం లేదంటున్నారు. మాకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని కోరగా స్పందించడం లేదు. టీడీపీ వచ్చాక లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వంలో సబ్సిడీలో రుణాలు ఇస్తే..ఈ ప్రభుత్వం ఒక్క రుణం కూడా ఇవ్వలేదు.

**గతంలో మాదిరి సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలిస్తాం**

ఎన్నికలకు ముందు బుగ్గలు నిమిరి ముద్దులు పెడుతూ ఎస్సీలపై కపటప్రేమ చూపిన జగన్ అధికారంలోకి వచ్చాక తమ నిజస్వరూపం చూపుతున్నాడు. ఎస్సీలకోసం ఖర్చుచేయాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలను రద్దుచేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన దళితులపై పోలీసులను అడ్డంపెట్టుకుని దమనకాండ సాగిస్తున్నాడు. టీడీపీ హయాంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా అది దళిత వాడల నుండే ప్రారంభించేవాళ్లం. అధికారంలోకి రాగానే రాగానే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికీ 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి గతంలో మాదిరి సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలిస్తాం. సింగరాజుపాలెంలో కమ్యూనిటీ హాలు, శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## జగన్ అన్నివిధాలుగా మమ్మల్ని మోసం చేశాడు: నారాయణపురం దళితులు

ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం దళితులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. దళితులకు మేనమామ అని నమ్మించి ఓట్లేయించుకున్న జగన్ అన్నివిధాలుగా మమ్మల్ని మోసం చేశాడు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై మారణహోమం సాగుతోంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి, కార్పొరేషన్లను పాడుబెట్టారు. దళితుల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. వైసీపీ వచ్చాక బీమా అందించడం లేదు. అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని రకరకాల నిబంధనాలతో నిర్వీర్యం చేశారు. దళితల శ్మశానాలు అభివృద్ధి చేసుకునేందుకు నిధులు కేటాయించడం లేదు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వకపోవడంతో దళితుల్లో నిరుద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది.



**27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం**

ఎన్నికల సమయంలో జగన రెడ్డి బుగ్గలు నిమిరి ముద్దులు పెడుతూ చూపింది కపట ప్రేమ మాత్రమే. జగన్ అధికారంలోకి వచ్చాక దక్షిణ భారతదేశం మొత్తమ్మీద దళితులపై దాడుల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది. గత 51నెలలుగా ఇదివరకెన్నడూ లేనివిధంగా దళితుల హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. సీఎం సొంత నియోజవకర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళలను అత్యాచారం చేసి చంపితే జగన్ పట్టించుకోలేదు. మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్, మద్యంపై ప్రశ్నించిన ఓంప్రతాప్ ను వేధించి చంపారు. అక్రమ ఇసుక రవాణా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌కు శిరోముండనం చేయించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి దళిత యువకులకు విరివిగా సబ్సిడీ రుణాలు అందజేస్తాం.



## మేత ఖర్చులు కూడా రాకపోవడంతో నష్టాలు: ఆక్వా రైతులు

ఉంగుటూరు నియోజకవర్గం చిననింద్రకొలనులో ఆక్వారైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా ప్రాంతంలో అధికంగా రొయ్యలసాగుపై ఆధారపడి జీవిస్తున్నాం. హేచరీలు ఒకసారి తీసిన మదర్ రొయ్యనుంచే పదేపదే సీడ్ ఇస్తుండటంతో నాణ్యత ఉండటంలేదు. దీనివల్ల రొయ్యకు వైట్ గట్ వైరస్ లు సంక్రమించి రొయ్యలు చనిపో తున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక నాణ్యతలేని సీడ్ సరఫరాచేసే హేచరీలపై చర్యలు తీసుకోవాలి. తల్లిరొయ్య అమెరికా నుండి తెచ్చి రైతులకు సరఫరా చేసేలా చర్యలు తీసు కోవాలి. ఆక్వా చెరువులు, చేపలకు వినియోగించే మేత ధరలు విపరీతంగా పెరిగాయి. కేజీ చేపకు 2 కేజీలు మేత ఖర్చు అవుతోంది. మేత ఖర్చులు కూడా రాకపోవడంతో నష్టాలు వస్తు న్నాయి. ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50లకే ఇస్తామని జగన్ పాదయాత్రలో చెప్పాడు. ఇప్పుడు జోన్లవారీగా విభజించి సబ్సిడీ రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులకు రూ.1.50లకే యూనిట్ విద్యుత్ అందించాలి. గతప్రభుత్వంలో 23 కె.వి ట్రాన్స్ ఫారం రూ.60 వేలు ఉండగా, ఇప్పుడు రూ.2 లక్షలు అవుతోంది. 40 కెవి ట్రాన్స్ ఫారం గతంలో రూ.99వేలు ఉండగా, ఇప్పుడు రూ.4లక్షలు తీసుకుంటున్నారు. రొయ్యలు, చేపల చెరువులకు అవసరమైన మోటార్లు, నీళ్లతోడే మోటార్లు సబ్సిడీలో అందించాలి. మార్కెట్ మందగించిన సమయంలో సరుకు నిల్వ పెట్టుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలి.

**ఆక్వారంగానికి మళ్లీ గత వైభవం తీసుకువస్తాం**

జె-ట్యాక్స్ విధానాలతో జగన్ ఆక్వారంగాన్ని సర్వనాశనం చేశాడు. గతంలో దేశం మొత్తమ్మీద ఏపీ నుంచే అత్యధిక ఆక్వా ఎగుమతులు జరిగేవి. ఆక్వారైతులకు విద్యుత్ సబ్సిడీ విషయంలో జగన్ మాటతప్పి, మడమతిప్పారు. జోన్ల పేరుతో విభజించి యూనిట్ ధర రూ.4.50లకు పెంచాడు. టీడీపీ అధికారంలో వచ్చాక జోన్లతో సంబంధం లేకుండా ఆక్వారైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50లకే అందజేస్తాం. ఆక్వారైతులకు నాణ్యమైన సీడ్, ఫీడ్ అందించేలా చర్యలు తీసుకుంటాం. ట్రాన్స్ ఫార్మర్లపై జగన్ ప్రభుత్వం మోపిన అదనపు భారాన్ని తగ్గిస్తాం. ఆక్వారైతులు నిర్మించే కోల్డ్ స్టోరేజిలకు సబ్సిడీలను అందజేసి ప్రోత్సహిస్తాం. రాష్ట్రంలో ఆక్వారంగానికి మళ్లీ గత వైభవం తీసుకువస్తాం.



## రోగాలతో గొర్రెలు చనిపోతున్నాయి: నీలాద్రిపురం యాదవులు

ఉంగుటూరు నియోజకవర్గం నీలాద్రిపురం యాదవ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. యాదవులకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేయాలి..మేత, దాణా కోసం కొంత భూమి కేటాయించాలి. రెయిన్ కోట్లు, దోమ తెరలు అందించాలి. 50 ఏళ్ళ దాటిన గొర్రెల కాపరులకు ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలి. వర్షాకాలంలో గొర్రెలకు వచ్చే దొమ్మ రోగాలకు గొర్రెలు చనిపోతున్నాయి. ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. కూలీ పనులు లేక యాదవ మహిళలు దుర్భర జీవితం సాగిస్తున్నారు. ఆవులు లేదా గేదెలు ఉచితంగా పంపిణీ చేయాలి.

**వ్యాధినివారణ మందులు, దోమతెరల పంపిణీకి చర్యలు తీసుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలో యాదవులతోపాటు అన్ని బీసీ కులాలను తీవ్ర నిర్లక్ష్యంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75,790 కోట్లు దారి మళ్లించారు. కులానికొక కుర్చీల్లేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి తీరని అన్యాయం చేశారు. టీడీపీ హయాంలో యాదవ కార్పొరేషన్ ద్వారా రూ.278 కోట్లు, పశుసంవర్ధకశాఖ ద్వారా జీవాల కొనుగోలుకు రూ.395 కోట్లు ఖర్చు చేశాం. టీడీపీ వచ్చాక 22 గొర్రెలు యూనిట్ గా తీసుకుని పంపిణీ చేస్తాం. బీమా సౌకర్యం కల్పిస్తాం. సబ్సిడీపై ఆవులు, గొర్రెలు అందిస్తాం. జీవాలను ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేస్తాం. వ్యాధినివారణ మందులు, దోమతెరల పంపిణీకి చర్యలు తీసుకుంటాం. యాదవులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేస్తాం.




## యేడాదికి రూ.2వేల కోట్లు కేటాయించాలి: తూర్పు కాపు సామాజికవర్గీయులు

ఉంగుటూరుకు చెందిన తూర్పు కాపులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఏపీలో అధిక జనాభా కలిగిన తూర్పు కాపులు రాజకీయంగా అణచివేత, వివక్షకు గురవుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసబాట పడుతున్నాం. ఆరోగ్యం సరిగా లేక పనికి వెళ్లని రోజుల్లో పస్తులుండాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన మా కుల జనాభా లెక్కల్లో తప్పులున్నాయి. టీడీపీ ప్రభుత్వం 19 లక్షలుగా చూపిస్తే..వైసీపీ ప్రభుత్వం 16 లక్షలే చూపించింది. తూర్పు కాపులు రాష్ట్రంలో 46 లక్షల మంది జనాభా ఉన్నారు. జనాభా దామాషా ప్రకారం మా కులాన్ని బీసీ-డి నుంచి బీసీ - ఏ జాబితాలో చేర్చాలి. ఉత్తరాంధ్ర మినహా మిగతా జిల్లాల్లో శాశ్వత వలసలుగా ఉన్న తూర్పుకాపులందరికీ ఓబీసీ రిజర్వేషన్ వర్తింపజేయాలి. తూర్పు కాపులు ఎక్కడ నివసిస్తున్నా ఓబీసీ సర్టిఫికేట్ మంజూరు చేయాలి. తూర్పు కాపులకు జనాభా దామాషా ప్రకారం యేడాదికి రూ.2వేల కోట్లు కేటాయించాలి. విదేశీ విద్యకు సహకరించాలి. 50 ఏళ్లు దాటిన కూలీలకు పెన్షన్ అందించాలి.

**దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో తూర్పుకాపులతో పాటు అన్నిరకాల బీసీలు అణచివేతకు గురయ్యారు. న్యాయబద్ధంగా తమకురావాల్సిన హక్కులకోసం ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. తూర్పుకాపులను రాజకీయంగా ప్రాధాన్యతనిచ్చింది తెలుగుదేశం పార్టీ. కిమిడి మృణాళిని, కళా వెంకట్రావుకు మంత్రి పదవులిచ్చి గౌరవించాం. అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం తూర్పు కాపులకు నిధులు కేటాయిస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చిన వెనుకబడిన వర్గాలపై దాడులను అరికడతాం.

# రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనంవల్లే కరెంటు కోతలు: వర్ల

- అసమర్థత, అవగాహన లేమివల్లే ఈ కష్టాలు
- విద్యుత్ శాఖతో సీఎం ఏనాడైనా సమీక్షించారా
- రాష్ట్రమంతా చీకట్లో మగ్గుతుంటే.. తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్ దేదీప్యమానంగా వెలిగితే సరిపోతుందా?
- విసనకర్రలతో విసురుకునే పరిస్థితి నుండి ప్రజలను కాపాడాలి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, అవగాహన లేమి, చేతకానితనం వల్లే కరెంటు కోతలు విపరీతంగా పెరిగాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. రాష్ట్రమంతా చీకట్లో మగ్గుతుంటే.. తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్ మాత్రం దేదీప్యమానంగా వెలుగుతోందన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులకు 9 గంటలు నిరాటంకంగా కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి నేడు రాష్ట్రంలో మూడు నాలుగు గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు కరెంటు కోతలతో కొట్టు మిట్టాడుతున్నారు. విసన కర్రలతో విసురుకునే పరిస్థితి నుండి ప్రజలను కాపాడాలి. రైతులు నారు మడులు ఎండిపోయి అయ్యో రామా! అంటున్నారు. విద్యుత్ కోతలతో ఇంతటి దుర్భర పరిస్థితులుంటే ఎందుకు ఈ పరిస్థితులు దాపరించాయని విద్యుత్ శాఖతో సీఎం ఏనాడైనా సమీక్షించారా? పీపీఏలు రద్దు చేయొద్దు, ఆ అగ్రిమెంట్ కొనసాగించండని చంద్రబాబు ఎంత కోరినా కమీషన్లకు కక్కుర్తి పడి వాటిని రద్దు చేశారు. తక్కువ రేటుకు కరెంటు దొరుకుతుంటే ఎక్కువ రేటుకు ఎందుకు కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం కూడా ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని సార్లు చీవాట్లు పెట్టినా, ఎన్ని నోటీసులు జారీ చేసినా బుద్ధి రావడంలేదు. ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు పెంచనని నంగనాచి కబుర్లు చెప్పి 8 సార్లు కరెంటు చార్జీలు పెంచారు. చంద్రబాబునాయుడు హయాంలో ఒక్కసారి కూడా కరెంటు చార్జీలు పెంచలేదు. ఆయన పూర్తి అవగాహనతో కరెంటు కోతలు లేకుండా చూశారు. కరెంటు కోతలతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాల్లో ఏపీని మొదటిస్థానంలో పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. మిగులు కరెంటు రాష్ట్రంగా చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపిన ఘనత చంద్రబాబుది. ఎండాకాలంలో కాస్తో కూస్తో కరెంటు కోతలుంటాయేమోగానీ, వర్షాకాలంలో కరెంటు కోతలు వైసీపీ అసమర్థ పాలనకు నిదర్శనం. పులివెందుల సబ్ స్టేషన్ ముందు రైతులు బైఠాయించి కరెంటు సరిగా ఇవ్వమని అడిగినందుకు వారిపై కేసులు పెట్టారు. అలా అయితే.. కరెంటు సరిగా ఇవ్వని ప్రభుత్వంపై ఎన్ని కేసులు పెట్టొచ్చు?. పవర్ లేక ప్రజలు అల్లాడుతున్నారు. పవర్ మినిస్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కి మైన్స్ తవ్వుకోవడం, ఇసుక దోచుకోవడం తప్ప కరెంటు కోతలు నివారించాలనే ఆలోచన, ధ్యాస లేవు. ప్రజల కష్టాల గురించి ఏనాడైనా ఆలోచించారా? పవర్ హాలిడే ప్రకటించే స్థాయికి రాష్ట్రం వెళ్లడం దౌర్భాగ్యం. విద్యుత్ లేక ఆక్సిజన్ యంత్రాలు పనిచేయక ఆక్వా రంగం కుదేలైంది. రాష్ట్రమంతా చీకట్లో మగ్గుతుంటే.. తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్ దేదీప్యమానంగా వెలిగితే సరిపోతుందా? తన ముఠాకు జగన్ క్విడ్ ప్రోకో ద్వారా లబ్ధి చేకూర్చే పనులు చేయడం తప్పితే ప్రజలకు లబ్ధి చేకూరే పనులెప్పుడైనా చేశారా? దళితుడికిచ్చే 200 యూనిట్ల ఉచిత కరెంటు దళితవాడలో ఉంటేనే అని మెలికపెట్టి దళితులను అన్యాయం చేయడం తగదు. దళిత బిడ్డలకు మేనమామ అని చెప్పి ఓట్లు దండుకొని దళితులకు తీరని అన్యాయం చేయడం సబబుకాదు. క్విడ్ ప్రోకో కింగ్ అయిన ముఖ్యమంత్రి ఏ కంపెనీ, ఏ కార్పొరేట్ సంస్థ నుంచి ఎంత విద్యుత్ కొనుగోలు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి. హిందూజా కంపెనీ వారు ఆశించినంత ఇస్తారని క్విడ్ ప్రోకోకు పాల్పడుతున్నారనే ఊహాగానాలున్నాయి. హిందూజా కంపెనీకి 11 ఎకరాల భూమి క్విడ్ ప్రోకో కింద ధారాదత్తం చేసింది నిజంకాదా? కరెంటు కోతలు ఇలాగే ఉంటే చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితేంటి? ప్రజలు తాము చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి సమయం కోసం వేచి ఉన్నారని సీఎం గ్రహించాలి. బాధలు తీర్చే, కరెంటు కోతలు లేకుండా చేసే ముఖ్యమంత్రి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని సీఎం తెలుసుకోవాలి. ఎందుకన్నా జగన్ మాటలు నమ్మాం, ఆనాడు జగన్ కు ఓటేసి మన నెత్తిని మనమే గొరుక్కున్నామని ప్రజలు అనుకుంటున్నారు. జగన్ వచ్చినప్పటినుంచి విద్యుత్ రంగానికి గ్రహణం పట్టింది. ప్రతి వీధి, వాడ వెలుగులు జిమ్మాల్సిన పరిస్థితుల్లో జగన్ అధికారంలోకి వచ్చాక గ్రహణం పట్టి చీకటి రోజులొచ్చేలా చేశారు. రాత్రయితే చాలు ప్రజలు గాలి, వెలుతురు కోసం రోడ్లపైకి వస్తున్నారు. పవర్ సరిగా లేకపోవడంవల్ల చేనేత కార్మికులకు పనిలేకుండా పోయింది. చేనేత కార్మికులు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. రాయితీకి పవర్ కొనే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. రూ. 3,669 కోట్ల భారాన్ని ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై వేశారు. అదనపు లోడ్ చార్జీల పేరుతో మరింత భారం మోపారు. ప్రజల్ని కరెంటు చార్జీల పేరుతో బందిపోటుల్లా దోచుకుంటుంటు న్నారు. విద్యుత్ వినియోగదారులను ఈ రీతిన మోసం చేయడం బాధాకరం. ఈ ప్రభుత్వం మనకు సాయపడదని అందరికీ అర్థమైపో యింది. వినియోగదారులను రక్షించాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా లేదు. ఎంతసేపు వినియోగదారులను దోచుకోవాలనే చూస్తుంటారు. విద్యుత్ చార్జీల పెంపు పేరిట వినియోగదారులను ఈ ప్రభుత్వం దోచుకుంటోంది. ఇది ప్రభుత్వం కాదు ఒక దోపిడీదారు వ్యవస్థ. దీనికి ముఖ్యమంత్రి జగన్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ కరెంటు కోతల నుంచి రాష్ట్రాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని వర్ల రామయ్య కోరారు.

# ఎన్టీఆర్ '100' అనితరసాధ్యమైన కీర్తిశిఖరం

స్మారక నాణెం అనేది ఒక ప్రత్యేకమైన నాణెం, ఇది ఒక నిర్దిష్ట సంఘటన, వ్యక్తి లేదా ముఖ్యమైన మైలురాయిని గౌరవించడానికి, జరుపుకోవడానికి జారీ చేయబడుతుంది. 1989లో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 100వ జయంతిని పురస్కరించుకుని, 1969లో జాతిపిత మహాత్మాగాంధీ 100వ జయంతిని పురస్కరించు కుని ప్రత్యే నాణేలు విడుదల చేశారు. బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చి, జాతికి మార్గదర్శం చేసి, తెలుగువారి ప్రగతికే సారథిగా, ప్రజారంజక పాలన చేసిన మహానాయకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్రం ఇటీవల రూ.100 స్మారక నాణెం ముద్రించటం తెలుగువారికి గర్వకారణం. ఆర్‌బిఐ చాలా అరుదుగా స్మారక నాణేలను విడుదల చేస్తుంటుంది. ఇప్పుడు విడుదల చేసిన ఎన్టీఆర్ నాణేనికి మరింత ప్రత్యేకతను కలిగి ఉండటం విశేషం. ఈ నాణెం విడుదలకు మార్చి 20న గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఈ నాణెం 44 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో.. 50% వెండి, 40% రాగి, 5% నికెల్, 5% జింక్‌తో రూపొందించారు. నాణెం యొక్క ముఖం మధ్యలో అశోక స్తంభం యొక్క సింహం, దాని కింద 'సత్యమేవ జయతే' అని రాసి ఉంటుంది. తెలుగు ప్రజలు ఆయన్ని తలవని రోజంటూ ఉండదంటే అతిశయోక్తి లేదు. తెలుగు గురించి మాట్లాడాలి అంటే మొదట ఆయన పేరుతోనే మొదలుపెట్టాలి. "సంఘం శరణం గచ్ఛామి" అన్న బుద్ధుని వాక్కుని స్ఫూర్తిగా గ్రహించి "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు" అనే సత్యాన్ని ఆలంబనగా చేసుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగు ఆత్మగౌరవమే ఊపిరిగా... నేను మానవతా వాదిని, ఒక తెలుగు వాడిని అని గర్వంగా చెప్పుకుంటూ ఒక ప్రజా ఉద్యమానికి నాంది పలికారు అన్న నందమూరి తారక రామారావు. తెలుగుదేశం పార్టీని అకుంఠిత దీక్షతో ఒక మహోద్యమంగా ముందుకు నడిపించి విజయం సాధించారు. "ప్రజాసేవే నా పరమావధి- ప్రజలే నా ఊపిరిగా" నినదించిన గొప్ప దేశ భక్తుడు. ఆనాడు ఢిల్లీ పెత్తనం పెరిగిపోయి రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా కూల్చడం, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేయడం, పదవులు కాపాడుకోవడానికి, ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయటం ద్వారా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దల పాదాల ముందు తాకట్టు పెట్టారు. ఫెడరల్ వ్యవస్థను, రాజ్యాంగ స్ఫూర్తిని ఘోరంగా దెబ్బ తీశారు ఆ నాటి కాంగ్రెస్ పాలకులు. ఆ తరుణంలో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీని స్థాపించి నవ మాసాల్లోనే కాంగ్రెస్ విష వృక్షాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేశారు. భారతదేశం బ్రిటీష్ వారి దాస్య శృంఖలాలను ఛేదించుకొని స్వతంత్రం సముపార్జించినా బానిసత్వపు పోకడలను విడనాడకపోవడం, స్వార్థ రాజకీయాలు, ప్రజా సంక్షేమం పట్ల విముఖత, ప్రజా వ్యతిరేక విధానాలు వంటి అస్తవ్యస్త పరిపాలన, పైగా, ముఖ్యంగా, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టడం, నందమూరి తారక రామారావుని ఎంతగానో బాధించాయి. తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్నికాపాడటం కోసం... ఆనాటి దుష్పరిపాలనను అంతమొందించేందుకు ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేశారు. అగ్రకులాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని బీసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు చేరువ చేశారు. 1983 అసెంబ్లీ ఎన్నికల్లో 289 స్థానాల్లో 125మంది గ్రాడ్యుయేట్లను, 28స్థానాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్లను, 20చోట్ల డాక్టర్లను, 8చోట్ల ఇంజనీర్లను, 47స్థానాల్లో లాయర్లను పోటీకి నిలబెట్టి బలవంతులు, ధనవంతులకే పరిమితమైన రాజకీయాన్ని యువతకు, మేధావులకు, మహిళలకు, బలహీన వర్గాలకు చేరువ చేశారు.

తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశంపార్టీ నిర్మితమైంది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనేక అభివృద్ధి, సంక్షేమంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. సంక్షేమం, సాగునీరు, విద్యుత్ తదితర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. సామాజిక న్యాయం అమలు, అవినీతిని అదుపు చేయడంలో కొత్తపుంతలు తొక్కించింది. ఆడపిల్లలకు ఆస్తిలో హక్కు మరియు మహిళా విద్యాలయాల స్థాపన, రెండు రూపాయలకే కిలోబియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, పేదలకు శాశ్వత గృహాలు, మద్యపాన నిషేధం, మండల వ్యవస్థ, తిరుమలలో నిత్యాన్నదానం వంటి ఎన్నో సంస్కరణలకు, మహత్కార్యాలకు నిలువెత్తు నిదర్శనం నందమూరి తారక రామారావు.

రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలలో కూడా ఎంతో ప్రభావాన్ని చూపిస్తూ గణనీయమైన గుర్తింపు తెచ్చుకోవడానికి నందమూరి తారక రామారావు కృషి అనన్య సామాన్యం. అవినీతి ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను తరిమి కొట్టడం కోసం జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఎన్టీఆర్ ఒకతాటిపైకి తెచ్చి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. 1985లో పార్లమెంటు ఎన్నికల్లో 33 మంది ఎంపీలతో 8వ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ వ్యవహరించింది. దానికి ఆయనే చైర్మన్‌గా వ్యవహరించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నేషనల్ ఫ్రంట్ తరపున ఎన్టీఆర్ ప్రచారం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌ను ఢీకొట్టి అధికారం నుంచి సాగనంపారు. ఎన్టీఆర్ సూచన మేరకు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పదివేల లోపు రైతు రుణాలను రద్దు చేసింది. తెలుగుదేశం ఆవిర్భావంతోనే పేదలకు సంక్షేమ యుగం మొదలైంది. ఆకలితో అలమటిస్తున్న పేదలకు కిలో రూ.2లకే బియ్యం అందించి ఆకలి తీర్చిన అన్నదాత ఎన్టీఆర్. నీడలేని నిరు పేదలకు పక్కాఇళ్ళు నిర్మించి, కట్టుకోవడానికి బట్టలు లేని అభాగ్యులకు చీరలు, ధోవతులు అందించిన మానవతా వాది ఎన్టీఆర్. రైతులకు రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించారు. దేశ వ్యాప్తంగా అప్పట్లోనే రూ.11 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయించారు. విద్యార్థులకు మధ్యాన్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీలకు సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి సంక్షేమ పాలనకు బాటలు వేశారు. ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు విద్య, ఉపాధి, రాజకీయ, సామాజిక రంగాలలో అవకాశం కల్పించి వారితో "అన్న"గా పిలిపించుకొన్న ఆత్మబంధువుగా నిలిచారు. పద్మావతి విశ్వవిద్యాలయం వంటి సరస్వతీ క్షేత్రాలను నెలకొల్పారు. పంచాయితీరాజ్ వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌దే. అధికార వికేంద్రీకరణకు నాందిపలికి, మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, ప్రజలవద్దకే ప్రభుత్వాన్ని చేర్చి గ్రామ స్వరాజ్యానికి పునాది వేశారు. పరిపాలనలో పారదర్శకతకు, స్వచ్ఛతకు పెద్దపీట వేశారు. అవినీతిపరులపాలిట సింహస్వప్నంగా నిలిచారు. దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాలకు అన్నీ రంగాలలో అవకాశం కల్పించి సామాజిక భద్రతను అందించిన సంఘసంస్కర్తగా నిలిచారు. ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ ప్రణాళికను రూపొందించించారు. తెలుగుభాషకు నిండు గౌరవం, రైతులకు చేయుత, గ్రామీణాభివృద్ధి, గ్రామీణవిధ్యుదీకరణ, పంచాయితీరాజ్ సంస్థలకు హెచ్చు అధికారాలు, విద్యావిధానంలో మౌలిక మార్పులు, పోలీసుశాఖ ప్రక్షాళన, వైద్య ఆరోగ్య సేవలు, సకాలంలో ప్రాజెక్టుల నిర్మాణం, మహిళాభ్యుదయం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ఎన్నికల సంస్కరణలు, గృహవసతికి ప్రాధాన్యం, సెక్యులర్ విధానం, అంతర్జాతీయ దృక్పథం వంటి కార్యక్రమాలతో కూడిన ప్రణాళికతో తెలుగుదేశం పార్టీ పరిపాలన సాగించింది



\- తాడికొండ సాయి కృష్ణ -

దశాబ్దాలు కాదు శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని స్థానం సంపాదించుకోవడం ఎన్టీఆర్ లాంటి అతి కొందరికే సాధ్యమయ్యింది. ఎన్టీఆర్‌కు మూడుసార్లు జాతీయ పురస్కారాలు దక్కాయి. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నెరవేర్చారు. 1968లో పద్మశ్రీ, 1978లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్, 1974లో కథారచయితగా తాతమ్మ కలకు నంది అవార్డు తీసుకున్నారు. 1972లో బండిపంతులుకు ఫిలింఫేర్ దక్కింది. ఇవన్నీ కొలమానాలు కాకపోయినా ఎన్టీఆర్ కీర్తికిరీటంలో కొన్ని వజ్రపుతునకలు. శతజయంతులు ఎన్ని వచ్చినా ఇంకో సహస్ర సంవత్సరాల తరువాత కూడా ఎన్టీఆర్ పేరు తెలుగునాట నిత్యం వినిపిస్తూనే ఉంటుంది. పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం జీవితాన్ని అంకితం చేసి, దేశ రాజకీయాలకే దిక్సూచిగా నిలిచిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావుగారికి భారత రత్న ఇచ్చి గౌరవించడం తెలుగు ప్రజలకే కాదు భారత పౌరులందరికి గర్వ కారణం. ఈ మహానాయకుడుకి భారత రత్న పురస్కారం ప్రధానం చేయాలని మరోసారి భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఏపీకి పట్టిన గ్రహణం జగన్

### విద్యుత్ విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదు: కళావెంకట్రావు



శ్రీకాకుళం: రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన సాగుతోందని.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ కోతలు అధికమయ్యాయని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. ఏపీకి పట్టిన గ్రహణం జగన్ . జగన్ పాదం ఏమి పాదమో తెలియదు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో విద్యుత్ కష్టాలు ఎప్పుడూ చూడలేదు. రైతులకు 24 గంటల విద్యుత్ అన్నారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి బయటకు వస్తే తెలుస్తుంది. రైతులకు ఎందుకు విద్యుత్ ఇవ్వలేకపోతున్నారో జగన్ సమాధానం చెప్పాలి. సెప్టెంబర్ మొదటి వారంలో విద్యుత్ కోతలు ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రజలకు చెప్పాలి. టీడీపీ హయాంలో 24 గంటలు నిరంతర విద్యుత్ అందించాం. విద్యుత్ శాఖామంత్రి మైనింగ్‌లో బిజీగా ఉన్నారు. విద్యుత్ విషయంలో ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేదు. జగన్‌ను ఎన్నుకున్నందుకు ప్రజలకు తిప్పలు తప్పటం లేదు. 2014-19 మధ్య ఒక్క గంట కూడా విద్యుత్ అంతరాయం కలగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రానికి పట్టిన గ్రహణం పోవాలంటే జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలి. జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనుకకు పోయిందని కళావెంకట్రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు నరకం చూస్తున్నారు

### మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డిని ఓట్లేసి గెలిపించినందుకు అప్రకటిత విద్యుత్ కోతలతో అందరికీ నరకం చూపిస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలో కాలవ శ్రీనివాసులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రైతులు విద్యుత్ ఉప కేంద్రాలను ముట్టడిస్తున్న పరిస్థితితో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ప్రణాళిక లేకపోవటం, అవినీతి కారణంగా ప్రజల అవసరాల మేరకు జగన్ విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారని ఆయన ఆక్షేపించారు. ఈ నెల 5వ తేది నుంచి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నారని తెలిపారు. "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం రాయదుర్గం నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అధినేత చంద్రబాబు నాలుగు రోజుల పాటు అనంతపురం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొంటారని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు.

## చంద్రబాబుకు ఇచ్చిన పాత నోటీసులపై వైసీపీ నేతల శునాకానదం : బోండా ఉమా



విజయవాడ (చైతన్య రథం):చంద్రబాబునాయుడికి ఇచ్చిన పాత ఐటీ నోటీసుపై వైసీపీ నేతలు శునాకానదం పొందుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో మెంబర్ బోండా ఉమా ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డబ్బు ట్రాన్సాక్షన్ జరగని ఈ కేసులో ఐటీ ఇచ్చిన నోటీసులకు చట్టబద్ధత, విలువ లేదు. ఐటీ ఇచ్చిన నోటీసుల వెనుక వైసీపీ లాబీయింగ్ చేసింది చంద్రబాబు ఇమేజిని తగ్గించాలని చూస్తున్నారు. డబ్బు ఎక్కడ చేతులు మారనప్పుడు ఐటీ నోటీసులు ఇచ్చే అవసరం ఏముందని ప్రశ్నించారు. చంద్రబాబు నీతి నిజాయితీపై వైసీపీ ప్రభుత్వం బురదజల్లుతుందని బోండా ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైద్య విద్యతోనూ వ్యాపారమా జగన్ రెడ్డీ!

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్ల అమ్మకంతో బడుగులకు అన్యాయం: ఎమ్మెల్యే డోలా



అమరావతి: ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లను జగన్ రెడ్డి ప్రభుత్వం సంతలో సరుకుల్లా అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని కొండెపి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. ఇన్నాళ్లు కొత్త కాలేజీలు వస్తే తమ ఎంబీబీఎస్ కల నెరవేరుతుందనుకున్న బడుగు, బలహీన వర్గాల ఆశలను జగన్ రెడ్డి చిదిమేశారు. తాను పేదల పక్షమని కల్లబొల్లి మాటలు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మాత్రం పైసలు ఇచ్చిన వారికే మెడికల్ సీట్లు కట్టబెట్టడం పెత్తందారీ ఆలోచన కాక మరేమిటి? మీ పిల్లలను డాక్టర్, ఇంజనీర్ ఏది చదివించినా ఫీజు తానే కడతానని ప్రతిపక్షంలో గొంతు చించుకున్న జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే బడుగులకు వైద్య విద్య దూరం చేయడం మాట తప్పి మడమ తిప్పడం కాదా? ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సైతం ఏ కేటగిరీ సీట్లను రిజర్వేషన్ ప్రాతిపదికన ఇస్తుంటే...ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎత్తేసి పేదలకు జగన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి ధన దాహానికి కొత్తగా వచ్చిన 750 ఎంబీబీఎస్ సీట్లలో 168 సీట్లను పేద విద్యార్థులు కోల్పోతున్నారు. ఏపీ కంటే చైనా, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్ వంటి దేశాల్లో ఎంబీబీఎస్ చదవడం చౌక. మన రాష్ట్రంలో ఎంబీబీఎస్ చదువుకు కోటి వరకూ ఖర్చవుతుంది. అంత డబ్బు కట్టి ఎంబీబీఎస్ చదవడం పేదల వల్ల అయ్యే పనేనా? పేదవాళ్లు చదువుకుని బాగుపడితే నువ్వు చూడలేవా జగన్ రెడ్డి? సీట్ల అమ్మకం వద్దని జూనియర్ డాక్టర్లు లేఖ రాసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం కాదా? నాడు-నేడు కింద వైద్య రంగం అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పే జగన్మోహన్ రెడ్డి ఎంబీబీఎస్ సీట్లు అమ్ముకోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా సీట్ల అమ్మకం నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే డోలా డిమాండ్ చేశారు.

## భవిష్యత్తకు గ్యారెంటీ - ఇది బాబు ష్యూరిటీ : పాశిం



గూడూరు (చైతన్యరథం): మహానాడు వేదికగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని గూడూరు నియోజకవర్గ టీడీపీ నేత పాశిం సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. బాబు ష్యూరిటీ 1 భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చిల్లకూరు మండలం లింగవరం గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించే లబ్ధి గురించి తెలియజేయడంతో పాటు కరప్రతాలు పంపిణీ చేపట్టారు. మహిళలకు మినీ మ్యానీఫెస్టోలోని అంశాలైన తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ ఒక్కరికి యేటా 15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 15 వందలు, అన్నదాతలకు యేటా 20 వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. యువగళం నిధి, అన్నదాత సుఖీభవ, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి తాగునీరు, పూర్ టూ రిచ్ పథకాలు అమలు చేస్తామన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. వాలంటీర్లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పెద్దఎత్తున ఓట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టిందని, ఓట్ల తొలగింపు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ : ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు మండలం పలుకూరు గ్రామంలో శనివారం సాయంత్రం ప్రారంభించారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ ఇంటూరి నాగేశ్వరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ పత్రాలను వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతన్నలకు ప్రతి ఏటా 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తదితర పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో అంకెలతో సహా వివరించారు. గత తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే నేడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని సంక్షేమ పథకాలును రద్దు చేశారని విమర్శించారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని, మద్యపానం నిషేధం, వృద్ధులకు పెన్షన్ 3000 రూపాయలు చేస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. ప్రభుత్వం వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల కు పేద , మధ్య తరగతి ప్రజల బ్రతుకులు భారం చేశారని విమర్శించారు. కల్తీ మద్యం, ఇసుక, మట్టి, దందాలతో వైసిపి నేతలు ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి పంపాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, ఎంపీటీసీ తన్నీరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు అండగా టీడీపీ జెండా : నూకసాని బాలాజి



ఒంగోలు (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ ముందు నుంచి వెన్నుదన్నుగా ఉండి రాజకీయ చైతన్యం కల్పించిందని, రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే భవిష్యత్ బంగారుమయం అవుతుందని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజి తెలిపారు. మండలంలోని బోడవాడ పంచాయతీ అక్కంపేట గ్రామంలో మాజీ జడ్పీటీసీ ఎం. హుసేన్‌రావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు చేపట్టిన ప్రతి పకథకాన్ని రద్దు చేయడమే జగన్ లక్ష్యమని, స్థానిక సంస్థల నిధులను పక్క దారి మళ్లిస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశాడని అన్నారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని, జగన్ దుర్మార్గ పాలనవల్ల విసుగు చెందిన ప్రజలు చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

# బీసీలపై జగన్ రెడ్డి ఉక్కుపాదం!

బీసీలపై ఉక్కు పాదం మోపుతూ, వారి హక్కులు కాలరాస్తున్నది జగన్ రెడ్డి ప్రభుత్వం. ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులుగా మచ్చలేని బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నది. బీసీల ఇళ్లను కూల గొట్టిస్తూ, వారి ఆస్తులు ధ్వంసం చేస్తూ ,వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ బీసీలను అణచి వెయ్యడమే లక్ష్యంగా పెట్టుకొన్నది జగన్ ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం కూడా బీసీలపట్ల ఇంత క్రూరంగా, నీచంగా వ్యవహరించలేదు. బీసీలు చేసిన నేరం ఏమిటి? వారు ప్రభుత్వ ఆస్తులు దోచుకోలేదు. గౌరవ ప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారు. స్వచ్ఛతకు, నిబద్ధతకు బీసీలు మారుపేరు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం బిసిలు చేసిన నేరమా? నాలుగున్నరేళ్లుగా బీసీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ రాక్షస పాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో బీసీలు బతకాలా వద్దా అనేంతటి దుర్భరమైన పరిస్థితి కల్పించారు. బీసీలను భయ భ్రాంతులకు గురి చేస్తూ వందలాది మంది బీసీలపై దాడులు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ప్రభుత్వాన్ని విమర్శించిన వారిని అక్రమంగా అరెస్టు చేసి మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుంది జగన్ ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై విమర్శలు చెయ్యడం, ప్రశ్నించడం సహజం. అంత మాత్రాన బరితెగించి ప్రతిపక్ష బీసీ నాయకులపై అర్ధరాత్రి అక్రమ కేసులు బనాయించడం వంటి చర్యలకు తెగపడ్డారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష బీసీ నాయకులను వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది. చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్న కక్షతో మాజీ మంత్రి, శాసనసభాపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడిని అక్రమంగా గోడలు దూకి ఒక దొంగని అరెస్ట్ చేసినట్లు అరెష్టు చేశారు పోలీసులు. శస్త్ర చికిత్స చేయించు కొని వున్నా, మందులు వేసుకోవాలన్నా అనుమతించకుండా 600 కిలోమీటర్లు రోడ్డు మార్గంలోతీసుకెళ్లి ఆసుపత్రి పాల్జేశారు, ఉన్న గాయానికి ఇన్ఫెక్షన్ సోకి మరోసారి శస్త్ర చికిత్స చేయాల్సిన దుస్థితి కల్పించారు. అచ్చెన్నాయుడిని 80 రోజులకుపైగా కస్టడీలోఉంచి వేధించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఫోటోతొలగించడాన్ని ప్రశ్నించి నందుకు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిపై ఏకంగా అట్రాసిటీ కేసులు, నిర్భయ చట్టం కింద కేసులు పెట్టి వేధించారు. తర్వాత కేవలం రెండు సెంట్ల సొంత భూమిలో నాళా నిబంధనలు పాటించలేదని అర్ధరాత్రి వందల మంది పోలీసులు గోడలు దూకి తలుపులు పగలగొట్టి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిని, ఆయన కుమారుడు రాజేష్ ను అరెస్టు చేశారు. బీసీలంటే వైసీపీ ప్రభుత్వానికి చులకనభావం, లెక్కలేని తనంతో వ్యవహరిస్తుంది. గన్నవరం సభలో జగన్ రెడ్డిని విమర్శించారన్న అక్కసుతో మరోసారి బీసీ నేత అయ్యన్న పాత్రుడును అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం. ప్రతి పక్షనాయకుడిగా జగన్ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కాల్చివేయాలని ప్రజాసభలో చేసిన వ్యాఖ్యలకన్నా దారుణంగా జగన్‌రెడ్డిపై అయ్యన్నపాత్రుడు ఏమి మాట్లాడలేదు. అయినా సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడుడిని మఫ్టీలో ఉన్న పోలీసులు అక్రమంగా అయ్యన్న పాత్రుడిని అరెస్ట్ చేయడం దారుణం.

అట్లాగే ప్రభుత్వం చేస్తున్నరాజ్యాంగ ఉల్లంఘనలను చట్టసభల వేదికగా అడ్డుకుంటున్నారన్నకారణంగా ఎస్టీ వారి పెళ్ళిలో అక్షింతలు వేశారని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుపై అట్రాసిటీ కేసులు పెట్టారు. శాసన మండలి వేధికగా యనమలపై దాడి చేయడానికి యత్నించారు. శాసన మండలి సాక్షిగా బీదా రవిచంద్రయాదవ్‌పై మంత్రులు దాడికి దిగారు. కుటుంబ కక్షలతో జరిగిన రౌడీ షీటర్ హత్య కేసులో కొల్లు రవీంద్రను అరెస్టు చేసి 60 రోజులు జైలులో ఉంచి వేధించారు. మాజీ విప్ కూన రవికుమార్‌పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తిపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికార ప్రతినిధిగా వుండి ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు ప్రస్తుత ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతూ తీవ్ర వేధింపులకు గురిచేశారు. పెందుర్తిలో అళ్ల శ్రీనివాస రావు, కోడుమూరులో చరణ్ కుమార్, ఉరవకొండ సురేంద్ర, తంబళ్లపల్లి చౌడప్ప రామరాజు, కురబకోట సాంబశివ, పుంగనూరు గురుస్వామి, వినుకొండ నాసరయ్య యాదవ్ అక్రమ కేసులు బనాయించారు. తన సెల్‌కి వచ్చిన మెసేజ్ ను పార్వడ్ చేసినందుకు గౌతు శేరీషను సిఐడి వారు విచారణకు పిలిచి వేధించారు. చింతకాయల విజయ్ పైనా అక్రమ కేసులు బనాయించి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడంతో పాటు విజయ్ కూతురుని కూడా సిఐడి పోలీసులు బెదిరించారు. తర్వాత ఎమ్మెల్సీ ఎన్నిలలో తమకు ఓటు వెయ్యలేదన్న కక్షతో తెలుగుదేశం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త శ్రీనివాస్, మామ మాజీ ఎమ్మెల్సీ అప్పారావును సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, కుటుంబసభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా తెల్లవారుజామున 5గంటలకు అదుపులోకి తీసుకోన్నారు. వారి వ్యాపారంపై దాడులు చేయించారు. అనైతిక మైన, అప్రజాస్వామిక విధానాలు ద్వారా బీసీలను అణగ తొక్కుతున్నది జగన్ ప్రభుత్వం. ఏ వ్యక్తిపైన అయినా అరోపణలు రాగానే విచారణ చెయ్యకుండా ఏ వ్యక్తిని అరెస్టు చెయ్యకూడదన్న విషయం పోలీసులు పాటించకుండా నాలుగున్నరేళ్లుగా జగన్ రెడ్డి ఆడమన్నట్లు ఆడుతూ పోలీసులు భక్షకభటులుగా వ్యవహరిస్తున్నారు.

నాలుగున్నరేళ్లుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వందలాది మందిపై, బిసి నాయకులు పైనా తప్పుడు కేసులు పెట్టి వేదించారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన వారిని దారుణంగా వేధించారు. 28 మంది బీసీలను హత్య చేయించింది జగన్ ప్రభుత్వం, 2600 మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టారు. బీసీలు పట్ల నిలువెల్లా విషం నింపు కొన్న ముఖ్యమంత్రిని తొలిసారి చూస్తున్నాము. జగన్ పాలనలో బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నా రు. బీసీలపై అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది. బిసిలపై గాలి పోగేసి గాలి కేసులు పెట్టడమే పనిగా పెట్టుకొన్నారు.బీసీలను వేధించడమే లక్ష్యంగా పని చేస్తుంది జగన్ ప్రభుత్వం. అధికారంలో వున్నాం ఏదైనా చేస్తాం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న సమస్త విధానాలు అన్ని అ ప్రజాస్వామిక మైనవే కాదు. అనాలోచిత మయినవి, అసంబద్ధమైనవి, నిరంకుశమైనవే, కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధించడం దారుణం. వ్యక్తిగత ఆస్తులు ధ్వంసం, దాడులు చెయ్యడం, పోలీసులతో అక్రమ కేసులు పెట్టడం తారాస్థాయికి చేరింది. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారన్నవిషయం గ్రహించిన జగన్‌లో అక్కసు, అసహనం పెరిగిపోతున్నాయి. నిరాశా, నిస్పృహ అలుము కుంటున్నాయి. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన పాపం నుండి ప్రజల దృష్టి మళ్లించెందుకు ప్రజల కళ్ళకు గంతలు కట్టేందుకు ప్రతి పక్ష బీసీ నాయకులు పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నది జగన్ ప్రభుత్వం. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఈ విధమైన కక్ష సాధింపులతో బీసీలపట్ల ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. బీసీల ఆత్మగౌరవం దెబ్బ తీస్తున్నది జగన్ ప్రభుత్వం. కావునా బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అత్యవసరం ఏర్పడింది.ఒక పక్కన బీసీలను ఉద్ధరిస్తున్నట్లు బిలిపిస్తున్న జగన్ రెడ్డి మరోపక్క బీసీలపై అక్రమకేసులు పెట్టి వేధిస్తూ బీసీలను రాష్ట్రం నుండి వెళ్లగొట్టె పరిస్థితి తెస్తున్నారు.బీసీలు అందరూ అలోచించాల్సిన సమయం ఇది.

నాలుగున్నరేళ్లలో సుమారు రూ.35 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారు.జీవోనెం-217తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 లక్షలమంది మత్స్యకారుల్ని రోడ్డున పడెసి దాదాపు 15.74 లక్షల మంది మత్స్యకారులు ఉంటే జగన్ రెడ్డి మత్స్యకార భరోసాను లక్ష మందికే పరిమితం చేశారు. రాష్ట్రంలో 3.50 లక్షలు మందికి పైగా చేనేతలు ఉంటే నేతన్న నేస్తం పేరుతొ 81వేల మందికే 24 వేలు ఇచ్చి మిగిలిన వారిని అన్యాయం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అదరణ పథకం ద్వారా 124కుల వృత్తులకు చెందిన వారికి రూ.964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లను 90శాతం సబ్సిడీ అందిస్తే జగన్ ఆదరణ పథకాన్ని రద్దు చేసారు.బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతంనుంచి 24శాతానికి తగ్గించడంతో బీసీలు 16,800లకు పైగా స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయారు. ఎప్పటి నుండో బీసీల అదీనంలో వున్న అసైన్డ్ భూమి 8వేల ఎకరాలను సెంటు స్థలం పేరుతో బలవంతంగా గుంజుకొన్నారు. ఏటా విడుదలచేస్తానన్న జాబ్ క్యాలెండర్‌కి దిక్కులేదు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇతర ఖాళీలను భర్తీచేయకుండా బీసీ యువతను రోడ్డున పడేసారు. బీసీ యువత కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన విదేశీవిద్య, (రూ.10లక్షలఆర్థికసాయం) విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలు రద్దు చెసారు. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసి బీసీ యువతను అటు విద్యకు, ఇటు ఉపాధికి దూరం చేసారు. ఇసుక పాలసీ రద్దు చేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడవేసారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్శిటీల్లో దాదాపు 10 యూనివర్శిటీలకు వైస్ ఛాన్స్ ర్లుగా జగన్ సామాజిక వర్గం వారినే నియమించుకొన్నారు. బీసీలు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లుగా పనికి రారా? జగన్ నియమించుకొన్న ప్రభుత్వ సలహాదారులలో అందరూ జగన్ రెడ్డి సామాజిక వర్గం వారినే సలహా దారులుగా నియమించుకున్నారు. సలహాదారుగా బీసీలు మీకు పనికి రారా? 1000కి పైగా నియమించిన నామినేటెడ్ పదవుల్లో ఎక్కువమంది మంది జగన్ రెడ్డి సామాజిక వర్గీయులే. తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో టీటీడీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వగా. జగన్ రెడ్డి టీటీడీ బోర్డ్ మొత్తాన్ని తన సామాజిక వర్గంతో నింపారు. ప్రభుత్వ న్యాయవాదులు సహా, రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను నియమిస్తే ఇప్పుడు మొత్తం రెడ్లతో నింపారు జగన్. టీడీపీ హయాంలో యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమిస్తే జగన్ రెడ్డి వచ్చాక వారందరినీ బెదిరించి, రాజీనామాలు చేయించి సొంతవారిని నియమించుకొన్నారు. ఈ విధంగా బీసీలపై ఉక్కు పాదం మోపుతూ, వారి హక్కులు కాలరాస్తూన్నది జగన్ ప్రభుత్వం. కావునా బీసీలు దుష్టుల పక్షాన, దుర్మార్గుల పక్షాన నిలబడొద్దు. తాయిలాలతో బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్న వారి పట్ల ఒకటికి రెండుసార్లు బాగా అలోచించండి. మీ అలోచనల్ని, మీ అనుభూతుల్ని శాసించే హక్కు ఎవరికీ లేదు. బీసీలు అందరూ ఏకమవాల్సిన సమయం ఆసన్నమైనది.

## వైసీపీ పాలనలో బడుగు బలహీన వర్గాలపై దాడులు

- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం -



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో నాలుగేళ్ల నుంచి రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మహిళా సాధికారత, భద్రత అటకెక్కిందని, పెట్టుబడుల మాటే లేదని, నిరుద్యోగం పెరిగిపోయిందని, బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19,24,25వ డివిజన్లలో చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ పాలనలో సహజ వనరులను, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను దోచేస్తూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 45 రోజులపాటు 'బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో ప్రజా సాధికార చైతన్య కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలు, నేతలు ప్రతి ఇంటికీ వస్తారని పేర్కొన్నారు. ఆర్థిక పరిపుష్టి, రక్షణ, భవిష్యత్తు కోసం రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల ఉద్దేశాలను, వాటివల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు మాజీ మునిసిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధ, 19వ డివిజన్ కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ, నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, కాయల మధు, గోపాలయ్య, లీలామోహన్ రెడ్డి, జానా శివప్రసాద్, యుగంధర్, రమేష్, కిరణ్, కరుణాకర్, రాయపు హరి, లాయర్ రమేష్, మల్లి, సుధీర్, పెంచలయ్య, రవి, సుజాతమ్మ, శ్యామల, వంశి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో జోగుతున్న గిరిజన బాలలు

జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ మేడా రామకృష్ణ




**గుంటూరు (చైతన్యరథం):** పుస్తకాలతో కుస్తీ పడాల్సిన గిరిజన విద్యార్థుల బాల్యం జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్థత కారణంగా... గంజాయి మత్తులో కొట్టుమిట్టాడుతున్నారని గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో గిరిజన విద్యార్థులు ఏ విధంగా గంజాయికి బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే సరస్వతీ నిలయాలు మత్తు కోరల్లో చిక్కుకుంటున్నాయని దీనికి జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన అల్లూరి, అనకాపల్లి జిల్లాలతో సహా పాడేరు, పెదబయలు, అచ్చుతాపురం, జీ.మాడుగుల ప్రాంతాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా గంజాయి సాగును అధికార పార్టీ నేతలే సాగు చేయిస్తున్నారని అన్నారు. టీడీపీ హయాంలో మన్యంలో కాఫీ తోటలు పెంచితే వైసీపీ పాలనలో గంజాయి తోటలు పెంచుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధాకరమన్నారు. గంజాయిని అరికట్టాలని అధికారులను మేడారామ కృష్ణ డిమాండ్ చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# వైసీపీని ప్రజలు గోదావరిలోకి విసిరేయడం ఖాయం

- తెలుగుదేశం జోన్-2 సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి ధ్వజం



కాకినాడ (చైతన్యరథం) : అధికారంలోకి వచ్చింది మొదలు అంతులేని అరాచకాలు, దోపిడీకి పాల్పడుతున్న వైకాపాను రానున్న ఎన్నికల్లో ప్రజలు గోదావరిలోకి విసిరేయడం ఖాయమని మాజీమంత్రి, టీడీపీ జోన్-2 ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సహా టీడీపీ సీనియర్ నాయకులంతా హాజరైన జోన్ -2 సమావేశంలో రాష్ట్రంలో వైసీపీ పాలనపై ప్రత్తిపాటి నిప్పులు చెరిగారు. కాకినాడ గ్రామీణ మండలం అచ్చంపేట కూడలి వద్ద నన్నయ పీజీ సెంటర్ ఎదురుగా ఉన్న మీసాలరాజు ప్రాంగణంలో జరిగిన టీడీపీ జోన్-2 విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న 36 అసెంబ్లీ స్థానాలు టీడీపీ ఖాతాలోనే చేరతాయని అన్నారు. వచ్చే ఎన్నికల యుద్ధంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజలను భక్షిస్తున్న నాయకుడు జగన్‌రెడ్డి అని.. ఇసుక మాఫియాతో నదులే ఖాళీ అయిపోతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షం, మీడియా ఇలా ఎవరు ప్రశ్నించినా వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు.

పరిపాలన చేతకాక ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్ వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని కుట్ర పన్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు చేర్చిన దొంగ ఓట్లను ఏరిపారేస్తే రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని పేర్కొన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, సాధికార సారథులు అత్యంత కీలకమైన ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, హౌస్ మ్యాపింగ్ వంటి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు.

## స్వీట్ పాన్లపై జగనన్న ఫోటో...

- ప్రణవ్ గోపాల్ సటైర్



విశాఖ (చైతన్యరథం): ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వీట్ పాన్‌లకు కూడా జగనన్న ఫోటోలతో కూడిన పేపర్స్ చుట్టడదంపై ఆయన మండిపడ్డారు. "జగనన్న కిల్లీలు నమలండి. వైసీపీ నేతలు గడపగడపకు వచ్చినప్పుడు ఉమ్మండి. అని అంటూ ప్రణవ్ గోపాల్ ట్వీట్ చేశారు. జగనన్న కిల్లీలపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు..!

- ఓటర్ల తొలగింపుపై స్పందించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



పెందుర్తి (చైతన్యరథం) : దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించని ద్వంద్వ వైఖరి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గం నుండి కనీసం 10 వేల ఓట్లు తొలగించాలని బి ఎల్ ఓ లకు ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలపై గంటా నూకరాజు మాటాడారు. ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎప్పుడైనా ఏ ముఖ్యమంత్రి అయినా తీసుకున్నారా ? అని ప్రశ్నించారు. రోజురోజుకీ వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో గ్రాఫ్ పడిపోతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలను అణచివేయాలన్న దురుద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు నిర్ణయాలకు అవకాశం ఇస్తారా..? అని అడిగారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని ఇలాంటి నిర్ణయాలపై ఎన్నికల కమీషన్ సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. ఓటు హక్కు ప్రతీ పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. అలాంటిది రాజ్యాంగాన్ని కాపాడవలసిన ప్రభుత్వ పెద్దలు రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచే నిర్ణయాలు అంత సమంజసం కాదని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలవడానికి కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లను తొలగించే విధంగా బి ఎల్ ఓ లకు ఆదేశాలు ఇవ్వడం ఏంటని అన్నారు. అధికార పార్టీ నాయకులు వత్తిడి చేస్తున్నారని ఓటర్ల తొలగింపుకు బి ఎల్ ఓ లు ఆశక్తి చూపి తొందరపడితే భవిష్యత్ లో అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగ బద్దంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు లోను కాకుండా వార్డు/మండల సచివాలయం సిబ్బంది అడుగులు వేయాలని, అప్పుడే ఐదున్నర కోట్ల ప్రజల అభిమానం మీపై ఉంటుందని గంటా నూకరాజు సూచించారు.

## కనిగిరిలో 401 మందికి వైద్య పరీక్షలు

- కంటి అద్దాలు, చుక్కల మందు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి (చైతన్యరథం) : అంధత్వ నివారణే లక్ష్యంగా 2009 నుంచి వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో నిరాటంకంగా కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో శనివారం కనిగిరిలో అమరావతి గ్రౌండ్స్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. గత జూలై నెల23వ తేదీ మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం జరుగగా ఆ శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షల అనంతరం 564 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వీరందరికీ పెద కాకాని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు చేశారు. 45 రోజులు తరువాత వీరందరికీ తిరిగి కంటివైద్య పరీక్షలు అవసరం కాగా తిరిగి వారి కోసం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి మొత్తం 401 మంది హాజరు కాగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేసి అందరికీ కంటి అద్దాలు మరియు చుక్కల మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంకు హాజరైన వృద్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## జలసాధన సమితి అఖిలపక్ష సమావేశం

- పాల్గొన్న మడకశిర నియోజకవర్గం గుండుమల తిప్పేస్వామి

మడకశిర (చైతన్యరథం): శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన జలసాధన సమితి అఖిలపక్ష సమావేశంలో మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పే స్వామి పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా మడకశిర బైపాస్ కెనాల్ గురించి కరువు ప్రాంతమైన మడకశిర ఈ నియోజకవర్గనికి మొట్టమొదటి సరిగా కృష్ణ జలాలను తాకించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుది మరియు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామిదే. అదే విధంగా నియోజక వర్గంలో ఉన్నటువంటి 165 చెరువులకు నీరు పారాలంటే కాలువను వెడల్పు చేసి బైపాస్ కెనాల్ నిర్మిస్తేనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఉమ్మడి జిల్లా అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.



# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

- చంద్రబాబుపై అవినీతి ఆరోపణలంటే.. ఆకాశంపై ఉమ్మేయడమే
- జగన్ రెడ్డీ.. ముందు నీపై ఉన్న ఈడీ, సీబీఐ కేసుల సంగతేంటి?



విజయవాడ (చైతన్యరథం): "తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దిగమింగారు. ఇదే విషయాన్ని సీబీఐ, ఈడీ ధృవీకరించాయి. రూ.43 వేల కోట్ల ఆస్తుల్ని సీజ్ చేశాయి. 16 నెలలు జైల్లో చిప్పకూడు తిన్నారు. అలాంటి వ్యక్తి చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేయడమంటే అకాశంపై ఉమ్మేయాలని ప్రయత్నించడమే" అని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి వ్యాఖ్యానించారు. ఈ మేరకు విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... 2004 ఎన్నికల సమయంలో రూ.1.74 కోట్లు మాత్రమే తన అస్తిగా పేర్కొన్న జగన్ రెడ్డి కుటుంబం.. కేవలం ఐదేళ్ల పాలనలో సాక్షి పత్రిక, ఛానల్, సండూర్ పవర్స్, భారతి సిమెంట్స్, బెంగళూరులో యలహంక ప్యాలెస్, పులివెందుల ప్యాలస్, ఇడుపులపాయ ప్యాలస్, లోటస్ పాండ్ ప్యాలస్, చెన్నై, కలకత్తా, ముంబైలో భారీ ప్యాలెస్‌లు ఎలా సంపాదించారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టులు, సుప్రీంకోర్టు జగన్ రెడ్డి అవినీతిని తూర్పారబట్టాయి. ఇంత తక్కువ సమయంలో ఇంత అస్తులు ఎలా కూడబెట్టారని ప్రశ్నించాయి. అంతెందుకు చివరికి గూగుల్‌లో మోస్ట్ కరప్టడ్ సీఎం అని కొడితే వచ్చే మొదటి పేరు జగన్ రెడ్డిదే. అలాంటి జగన్ రెడ్డి, వారి దోపిడీ ముఠా.. ఏటా ఆస్తులు ప్రకటించే చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేయడానికి సిగ్గుపడాలి. అమరావతిలో రూపాయి కూడా అవినీతి లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన తర్వాత కూడా అవినీతి అంటూ ఆరోపణలు చేయడానికి జగన్ రెడ్డి, వారి దగా బంటు సజ్జల రామకృష్ణా రెడ్డికి సిగ్గుండాలి. ఎన్నికలకు ముందు పింక్ డైమండ్, రూ.6 లక్షల కోట్ల అవినీతి, అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ చిలువలు పలువలు చేశారు.

అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో పైసా అవినీతి కూడా నిరూపించలేకపోయారు. ఇప్పటికీ అవినీతి కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్న జగన్ రెడ్డి ముఠా.. కడిగిన ముత్యం లాంటి చంద్రబాబుపై ఆరోపణలు చేసే ముందు తమ కింద ఉన్న ఈడీ, సీబీఐ అవినీతి కేసులపై సమాధానం చెప్పాలి. నాదు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నారు. నేడు నాలుగేళ్ల పాలనలో ఇసుక, మద్యం, గంజాయి, డ్రగ్స్, భూములు, మైనింగ్, ఎర్రచందనం అక్రమ దందాలో దాదాపు రూ.4లక్షల కోట్లు దిగమింగారు. విశాఖలో 40వేల ఎకరాల భూములు కబ్జా చేశారు. పంచభూతాలనూ మింగేస్తున్న అవినీతి తిమింగలాలు, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్టైన జగన్ రెడ్డి గ్యాంగ్ అవినీతి అంటూ మాట్లాడుతుంటే గాడిదలు కూడా నవ్వుతున్నాయి. ఇసుక అక్రమాలపై తెలుగుదేశం పార్టీ చేసిన పోరాటంతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైంది. ప్రజలు చీపుర్లతో కొట్టేందుకు సిద్ధమయ్యారు. ఆ ఓటమి భయాన్ని కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు అవినీతి చేశారంటూ మేకపోతు గాంభీర్యం ప్రకటిస్తున్నారు.



నంద్యాల నియోజక వర్గానికి సెప్టెంబర్ 8 వ తేదీన నారా చంద్ర బాబు నాయుడు వస్తున్న సందర్భంగా మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ,నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా, పట్టణ అధ్యక్షులు ఖలీల్ మనియార్, ఆర్ఎస్ టీమ్ కలిసి చంద్రబాబు నాయుడు పర్యటించేటటువంటి రూట్ మ్యాప్ ను పరిశీలించడం జరిగింది.

# రాబోయేది టీడీపీ ప్రభుత్వమే !

- జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలవడం ఖాయం
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మైలవరం (చైతన్యరథం) : దసరాకు వచ్చే మేనిఫెస్టోతో జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిపోతుందని, రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట ప్రజా వేదికలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ..టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' ని విజయవంతం చేయాలని, టీడీపీ అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి తాగు, సాగునీటి సమస్యలు తీరుస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు. ఒక్క ఇసుక మీద 40 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, ఇసుక మీద దోచుకున్న ప్రతి రూపాయిని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకా మళ్లీ వసూలు చేసి పేదవారికి పంచుతామని ఆయన హామీ వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయని, కరెంట్ కోతలు లేని చోటు లేదని దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ ఛార్జీలు తొమ్మిదిసార్లు, ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెంచారన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారన్నారు. ఏపీలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ల





ఆగడాలు పెరిగిపోయాయన్నారు. ఇవన్నీ సరిదిద్దేందుకు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" పేరుతో ముందుకెళ్తున్నామని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని, ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరించాలన్నారు.

## సంక్షేమానికి మారు పేరు తెలుగుదేశం పార్టీ

- మహ్మద్ నసీర్ అహ్మద్

గుంటూరు (చైతన్యరథం): సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ మహ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని 9వ డివిజన్‌లో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో పేదలకు కిలో 2 రూపాయాలకే రేషన్ బియ్యం అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, చంద్రన్న భీమా, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. పేదలకు టీడ్కో ఇల్లులు వంటి మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి... బుటకపు మాటలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధితో పాటు సంపద సృష్టించి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, డివిజన్ నాయకులు గూడూరి శ్రీనివాసరావు, కన్నిబోయిన సాయి, జాగార్లమూడి శ్రీను, కార్పొరేటర్ సమత, ముప్పవరపు భారతి, మహంకాళి నరసింహ రావు, వజ్జా లక్ష్మి, ముఖ్వా శైలజ, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు గ్యారంటీ - ఇది బాబు గ్యారెంటీ



- చీరాలలో ఎం. ఎం కొండయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

చీరాల (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు వివరించేందుకు చేపట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం. ఎం కొండయ్య వ్యాఖ్యానించారు. శనివారం దేశాయిపేట పంచాయతీ దంతంపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పరిపాలనలో ప్రతి కుటుంబానికి ప్రతి నెలకు ఎంతమేర లబ్ధి కల్పించబోతున్నామో తెలియజేస్తూ రూపొందించిన ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీకి పట్టిన గ్రహణం... జగన్ రెడ్డి

- వైసీపీ అసమర్థత వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు
- మండిపడ్డ ఆచంట సునీత



విజయవాడ (చైతన్యరథం): జగన్ అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయని, జగన్ ఏపీకి పట్టిన గ్రహణం అని తెలుగుదేశం ద్వాక్రా, అంగన్వాడీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత మండిపడ్డారు. "జగన్ పాదం ఏమి పాదమో తెలియదు గానీ రాష్ట్రానికి అరిష్టం చుట్టుకుంద న్నారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో విద్యుత్ కష్టాలు తాము ఎప్పుడూ చూడలేదని, వైసీపీ అసమర్థత వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు నమోదు అవుతున్నాయని అన్నారు.

అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో రూ.57 వేల కోట్ల విద్యుత్ భారాలు ప్రజలపై మోపిన జగన్ రెడ్డి... ప్రజలకు మాత్రం నాణ్యమైన విద్యుత్ అందించడంలో విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తా మని హామీ ఇచ్చిన జగన్... అధికారం లోకి వచ్చాక రైతులను పూర్తిగా గాలికొదిలేశారని అన్నారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి బయటకు వస్తే తెలుస్తుందని అన్నారు. రైతులకు ఎందుకు విద్యుత్ ఇవ్వలేకపోతున్నారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో విద్యుత్ కోతలు ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పీపీఏల రద్దు కారణంగా ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ కోతలకు కారణమన్నారు. రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన సాగుతోందని, టీడీపీ హయాంలో 24 గంటలు నిరంతర విద్యుత్ అందించామని అన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ కోతలు ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## అయ్యన్నపాత్రుడిపై
# ప్రభుత్వం సాధింపు చర్యలు మానుకోవాలి



- అక్రమ అరెస్టులను ఖండించిన విశాఖ టీడీపీ బీసీ నేతలు

విశాఖ (చైతన్యరథం) : మాజీ మంత్రి, బీసీ నాయకులు అయ్యన్నపాత్రుడుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు స్వస్తి చెప్పకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్ హెచ్చరించారు. అయ్యన్నపాత్రుడి ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టుల కు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలో పోలీసులు సైతం అధికార పార్టీ నేతలకు ఊడిగం చేయడం మానుకోవాలని, రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, బీసీలను అన్ని విధాలుగా అణిచివేతకు గురి చేస్తున్నారని అన్నారు. గోరంత సాయం చేసి కొండంత ప్రచారం చేసుకుంటున్న వైసీపీ... బీసీల అభ్యున్నతికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, శివప్రసాద్, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, గాజువాక బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతున వెంకటరావు, బీసీ నాయకులు ఆర్. భవాని శంకర్, ఎన్టీ రమేష్, కొరిబిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

- కార్యక్రమాన్ని ప్రారంభించిన మాలేపాటి సుబ్బానాయుడు

కావలి (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం శనివారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ 1వ వార్డు మద్దురుపాడులో లాంఛనంగా ప్రారంభించారు. మద్దూరుపాడులోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ సంఖ్యలో టీడీపీ శ్రేణులతో కలిసి అదవిరాజుపాలెంలోని అరుగు వద్ద ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులతో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, టీడీపీ ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు. టీడీపీ సంక్షేమ కార్యక్రమాలకు పుట్టినిల్లని, పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే సూపర్ సిక్స్ పథకాలు రూపొందించడం జరిగిందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని మాలేపాటి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రునిపై ఫీట్స్.. సెంచరీ కొట్టిన ప్రజ్ఞాన్ రోవర్

న్యూఢిల్లీ : చంద్రుని ఉపరితలంపై అడుగు పెట్టినప్పటి నుంచి తన పరిశోధనలు కొనసాగిస్తున్న చంద్రయాన్-3 రోవర్ ప్రజ్ఞాన్ తాజాగా ఒక అరుదైన ఘనత సాధించింది. ఇప్పటివరకు చంద్రునిపై ఇది 100 మీటర్ల వరకు ప్రయాణం చేసింది. తన అన్వేషణల్లో భాగంగా ఇంకా తన ప్రయాణం కొనసాగిస్తూనే ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ట్విటర్ మాధ్యమంగా తెలిపింది. "ప్రజ్ఞాన్ రోవర్ 100 నాటౌట్. చంద్రుని ఈ రోవర్ ఇప్పటివరకు 100 మీటర్లు ప్రయాణించింది. ఇంకా ప్రయాణం కొనసాగిస్తోంది" అంటూ ట్వీట్ చేసింది. ఇందుకు సంబంధించిన ఫోటోను సైతం ఇస్రో పోస్ట్ చేసింది. కాగా.. ఆగస్టు 23వ తేదీన చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ అవ్వడంతో, చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు అమెరికా, రష్యా, చైనా దేశాలే ఈ ఘనతను సాధించాయి. మరో విశేషం ఏమిటంటే.. దక్షిణ ధ్రువంపై కాలు మోపిన తొలి దేశంగా భారత్ చరిత్రపుటలకెక్కింది.

చంద్రునిపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ల్యాండ్ అయిన వెంటనే తమ పనిని మొదలుపెట్టాయి. ఇప్పటిదాకా అవి అక్కడ చంద్రుని ఉష్ణోగ్రత వివరాల్ని భూమికి పంపించాయి. అంతేకాదు.. సల్ఫర్, ఆక్సిజన్, ఇనుము, క్రోమియం, సిలికాన్ వంటి మూలకాల ఉనికిని సైతం చంద్రయాన్-3 కనుగొంది. ప్రస్తుతం హైడ్రోజన్, హీలియం నిల్వల వేట సాగుతోంది.

**- విక్రమ్, ప్రజ్ఞాన్‌లను నిద్రపుచ్చేందుకు ఇస్రో సన్నాహాలు..**

చంద్రునిపై రాత్రి వేళ సమీపిస్తోంది. భూమిపై 14 రోజులకు సమానమైన చంద్రునిపై ఒక పగటి పూట పూర్తి కాబోతోంది. అందుకే చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను నిద్రపుచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సన్నాహాలు చేస్తోంది. వీటికి నిర్దేశించిన గడువు పూర్తి కాబోతుండటంతో వీటిని స్లీప్ మోడ్‌లోకి పంపించ బోతోందని ఇస్రో సంస్థ పేర్కొంది.

ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీహరి కోటలో ఉన్న సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఆదిత్య ఎల్1ను శనివారం విజయవంతంగా ప్రయోగించిన అనంతరం ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, చంద్రయాన్-3 మిషన్‌కు నిర్దేశించిన గడువు పూర్తి





కాబోతోందని, చంద్రునిపై పగటి సమయం ముగియబోతోంది. చంద్రునిపై ఒక పగటి సమయం భూమిపై 14 రోజులకు సమానం. చంద్రునిపై రాత్రి సమయంలో ఉష్ణోగ్రత మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉండే అవకాశం ఉంది. కాబట్టి విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను స్లీప్ మోడ్‌లోకి పంపించేందుకు ఇస్రో సన్నాహాలు చేస్తోందని వివరించారు.

విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ ఇప్పటికీ పని చేసే స్థితిలోనే ఉన్నాయి. ఇవి చంద్రునిపై రాత్రి సమయాన్ని తట్టుకుని నిలవవలసిన అవసరం ఉంది కాబట్టి, వీటిని స్లీప్ మోడ్‌లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఒకటి, రెండు రోజుల్లో వీటిని స్లీప్ మోడ్‌లోకి తీసుకెళ్తారు. ప్రజ్ఞాన్ రోవర్ విక్రమ్ ల్యాండర్ నుంచి సుమారు 101.4 మీటర్ల దూరం వరకు వెళ్లిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంచనా వేశారు.ఆ చలిని తట్టుకోవాలంటే, వీటిని నిద్రపుచ్చడమే శ్రేయస్కరం.

# రెండు రోజుల ముందే భారత్ రానున్న బైడెన్..

**- అమెరికా అధ్యక్షుడు భారత్‌కు రావడం ఇదే తొలిసారి**

**- 8న ప్రధానితో ప్రత్యేక భేటీ**

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ నెలలో భారత్‌లో పర్యటించనున్నారు. 9-10 తేదీల్లో ఢిల్లీలో జరిగే జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగు రోజుల పర్యటన నిమిత్తం బైడెన్ భారత్‌కు వస్తున్నారు. కాగా, సమావేశాలకు రెండు రోజుల ముందే బైడెన్ భారత్‌కు రానున్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. సమావేశాల్లో పాల్గొనడం తోపాటు మోదీతో ప్రత్యేకంగా సమావేశమవుతారని వెల్లడించింది. ఈనెల 7వ తేదీన గురువారం బైడెన్ భారత్ పర్యటనకు బయలుదేరుతారని తెలిపింది. 8వ తేదీన ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారని వెల్లడించింది. ఆ తర్వాత 9-10 తేదీల్లో జీ20 సమ్మిట్‌లో పాల్గొంటారని పేర్కొంది. ఈ సమావేశాల్లో అంతర్జాతీయ సమస్యలు, వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీ,



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తదితర అంశాలపై ప్రపంచ దేశాల నేతలతో చర్చిస్తారని వెల్లడించింది. కాగా, అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ భారత్‌కి రావడం ఇదే తొలిసారి.

# నాలుగేళ్లలో కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న అసోం రైఫిల్స్..



ఇండో-మయన్మార్ సరిహద్దుల్లో డ్రగ్స్ స్మగ్లింగ్ భారీగా జరుగుతున్నది. గత నాలుగేళ్లలో దాదాపు రూ.2400కోట్ల విలువైన మాదకద్రవ్యాలను అసోం రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నది. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్ పీసీ నాయర్ మాట్లాడుతూ.. సరిహద్దులతో కాపాడడం తో పాటు డగ్స్, అక్రమ ఆయుధాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నాలుగేళ్లలో రూ.4267 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. 2020 లో రూ.875కోట్ల విలువైన అక్రమ రవాణా చేస్తున్న డ్రగ్స్‌ను పట్టుకున్నామన్నారు. 2021లో రూ.1402కోట్లు, 2022లో రూ.855కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మయన్మార్‌లో యుద్ధం నేపథ్యంలో రెండు సంవత్సరాల్లో తగ్గుదల నమోదైందని పేర్కొంది.

ఈ ఏడాది ఇప్పటివరకు రూ.1135 కోట్ల విలువైన అక్రమ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అసోం రైఫిల్స్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఆయుధాలను కొనుగోలు చేశామని ఇందులో థర్మల్ ఇమేజర్లు, నైట్ విజన్ పరికరాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లు, డ్రోన్లు, యాంటీ మైన్ వెహికల్స్ పలు అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేసినట్లు పేర్కొంది.

# యూపీలో అటల్ స్కూళ్లపై యోగీ ప్రశంసలు

**- గురుకుల విధానంలో భారతీయ విలువలతో -**

ఉత్తరప్రదేశ్ : రాబోయే సంవత్సరం సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోబోతున్న తరుణంలో యూపీలో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కీలక రంగాలపై దృష్టిసారించింది. అభివృద్ధితో పాటు విద్య, వైద్య రంగాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం యోగి .. తాజాగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ పేరుతో నడుస్తున్న అటల్ రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించారు. వాటి పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భారతీయ విలువలతో గురుకుల విధానంలో నడుస్తున్న ఈ స్కూళ్లపై ప్రశంసల జల్లు కురిపించారు.

అటల్ రెసిడెన్షియల్ స్కూల్ గురువర్త సంగం పేరుతో తాజాగా ఈ స్కూళ్లలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. 12 నుంచి 15 ఎకరాల్లో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అటల్ రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్రంలోని 18 డివిజన్లలో పనిచేస్తున్నాయని, సిబిఎస్ఇ నమూనాను అనుసరిస్తున్నాయని ఆదిత్యనాథ్ చెప్పారు. ఈ పాఠశాలలు నైపుణ్యాభివృద్ధికి కేంద్రాలు గా ఉంటాయని, అట్టడుగు, వెనుకబడిన వర్గాల పిల్లల సమగ్ర అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని 57 జిల్లాల్లో ఇలాంటి పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. భారతరత్న అవార్డు గ్రహీత వాజ్‌పేయి పేరు మీదుగా పాఠశాలలకు పేరు పెట్టారని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యం ఉందని ఆయన అన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ సిద్ధాంతాన్ని సాకారం



చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో ఉత్తరప్రదేశ్ 18 అటల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందని యోగీ తెలిపారు. ఈ సందర్భంగా అటల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంపికైన విద్యార్థులకు స్కూల్ కిట్‌లను పంపిణీ చేసి భవిష్యత్తులో వారు విజయం సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

అలాగే ఈ పాఠశాలల వెబ్‌సైట్లను https://www.atalvidyalaya. org www. atalvidyalaya.org కూడా ఆయన ప్రారంభించారు. కోవిడ్ కాలంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం బాల సేవా యోజన (శిశు సంక్షేమ పథకం) ప్రారంభించబడిందని, ఈ పాఠశాలల్లో ప్రవేశానికి ఈ పిల్లలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని ఆదిత్యనాథ్ తెలియజేశారు.

# అనుమానంతో భార్యను వివస్త్రను చేసి ఊరేగించిన భర్త

**- మణిపూర్ తరహా ఘటన రాజస్థాన్‌లో..**

రాజస్థాన్ : మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన నుంచి ప్రజలు, ప్రభుత్వాలు ఇంకా తేరుకోకముందే రాజస్థాన్‌లో అటువంటి ఘటన వెలుగులోకి వచ్చింది. అక్రమ సంబంధం పెట్టుకుందంటూ ఓ గిరిజన యువతిని ఆమె భర్త, అత్తమామలు వీధుల్లో నగ్నంగా ఊరేగించారు. ప్రతాప్‌ఘడ్ జిల్లాలో గురువారం ఈ దారుణం జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట్లో కూడా వైరల్‌గా మారింది. సాయం చేయాలని బాధితురాలు వీధుల్లోని వారిని వేడుకుంటుండగా ఆమెపై భర్త కర్కశంగా ప్రవర్తించాడు. రక్షించాలంటూ బాధిత మహిళ కేకలు వేసినప్పటికీ ఆమెను ఎవరూ కాపాడలేదు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో ఆమె అత్త వైపు నుండి కొంతమంది మహిళలు కూడా పాల్గొన్నట్లు కనిపించారు. దీంతో మొత్తం నిందితులందరినీ త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. ఆ యువతి మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుండడంతోనే ఆమె భర్త దాడి చేసినట్లు పోలీసులు చెబుతున్నారు.. బాధిత యువతి వేరే గ్రామంలో ఉన్న సమయంలో ఆమెను అత్తింటి వారు కిడ్నాప్ చేసి సొంత గ్రామానికి తీసుకువచ్చి ఈ దారుణానికి పాల్పడ్డారని సమాచారం. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఈ అమానవీయ ఘటనను ఖండించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పౌర సమాజంలో ఇటువంటి నేరగాళ్లకు స్థానం లేదని వ్యాఖ్యానించారు.

## శరణార్థుల పరస్పర దాడుల్లో వందల మందికి గాయాలు



టెల్అవీవ్: వందలాది మంది ఎరిట్రియన్ శరణార్థులు ఇజ్రాయేల్ రాజధాని టెల్అవీవ్‌లో శనివారం పరస్పరం ఘర్షణలకు దిగారు. అదుపు చేసేందుకు ప్రయత్నించిన ఇజ్రాయేల్ పోలీసులపైనా తిరగబడి దాడులకు దిగటంతో వారు కాల్పులు జరపాల్సి వచ్చింది. శరణార్థుల్లో ఎరిట్రియన్ ప్రభుత్వ మద్దతుదారులు, ప్రత్యర్థులు ఒకరితో ఒకరు ఘర్షణ పడ్డారు. ఎరిట్రియన్ శరణార్థుల మధ్య జరిగిన అత్యంత హింసాత్మక వీధి ఘర్షణలలో వందల మవంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 30 మంది పోలీసులు కూడా ఉన్నారు. ముగ్గురు ఆందోళనకారులు పోలీసుల కాల్పుల్లో గాయపడ్డారు. గాయపడిన వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు చెప్పారు. ఎరిట్రియన్ శరణార్థులు కలప దుంగలు, ఇనుప ముక్కలు, రాళ్లతో దాడులకు దిగారు. నిరసనకారులు దుకాణ అద్దాలు మరియు పోలీసు కార్లను ధ్వంసం చేశారు.

## కాంగోలో బంగారం తీసుకెళ్తున్న కాన్వాయ్‌పై దాడి

**- ఇద్దరు మృతి**

డెమొక్రాటిక్ రిపబ్లిక్ అఫ్ కాంగోలోని చట్టవిరుద్ధమైన తూర్పు ప్రాంతంలో బంగారం తీసుకెళ్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో ఇద్దరు చైనీస్ పౌరులు మరియు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు, స్థానిక అధికారులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం దక్షిణ కివు ప్రావిన్స్‌లోని ఫిజి ప్రాంతంలోని కింబి నదికి సమీపంలో ఉన్న ప్రదేశం నుండి బంగారాన్ని తీసుకువెళుతున్న నాలుగు వాహనాల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుంది.

ఆకస్మిక దాడి చేసిన వ్యక్తులు "పొదలోకి తీసుకెళ్లిన బంగారు పొట్లాలను దొంగిలించారు" అని ఫిజీలోని స్థానిక ఉన్నత అధికారి స్యామీ బడిబంగా కలోంధ్జీ తెలిపారు. దాడిలో మరణించిన మరో ఇద్దరు కాంగో సైనికుడు, డ్రైవర్. గాయపడిన మరో ముగ్గురు చైనా మైనింగ్ ఉద్యోగి ఇద్దరు స్థానికులు అని కలోంధ్జీ చెప్పారు. దుండగులు పొరుగున ఉన్న మనీమా ప్రాంతానికి చెందిన స్థానికులు అని తెలిపారు.

## పాకిస్తాన్‌లో ఐదుగురు మహిళా టెర్రరిస్టులు అరెస్ట్

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌ని పంజాబ్‌లో తొలిసారి మహిళా టెర్రరిస్టులను అరెస్ట్ చేశారు పోలీసులు. ప్రావిన్స్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు మహిళా ఉగ్రవాదులను అరెస్ట్ చేశారని అధికారులు తెలిపారు. పక్కా సమాచారంలో లాహోర్, షేక్పురాకు చెందిన ఐదుగురు మహిళలను అరెస్టు చేసినట్లు పంజాబ్ పోలీసులకు చెందిన కౌంటర్ టెర్రరిజం డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. మహిళా టెర్రరిస్టుల నుంచి ఆయుధాలు, నగదు, నిషేధిత

సాహిత్యం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన ఉగ్రవాదులను ఐమన్, జవేరియా, సాదియా, ఫైజా, ఫక్రాగా గుర్తించారు. వారిపై తీవ్రవాద కేసులు నమోదయ్యాయని పేర్కొంది. తదుపరి విచారణ కోసం వారిని గుర్తు తెలియని ప్రాంతానికి తరలించారు. సీటీడీ ఏకంగా ఐదుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయడం ఇదే తొలిసారి. గత నెల, దేశవ్యాప్తంగా ముఖ్యమైన సంస్థాపనలు, మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్న 20 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. వీరిలో ఎక్కువ మంది నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ ISISకి చెందినవారు. గత ఏడాది నవంబర్‌లో పాకిస్తాన్ ప్రభుత్వం మరియు టీటీపి మధ్య సంధి ముగిసిన తర్వాత టీటీపి మరియు ఐఎస్ఐఎస్‌లకు చెందిన వందలాది మంది ఉగ్రవాదులు ఈ ఏడాది పట్టుబడ్డారని పేర్కొంది. సంధి ముగిసిన తర్వాత దేశంలో భద్రతా బలగాలపై దాడులు పెరిగాయని పేర్కొంది.

# దక్షిణ చైనాలో సావోలా టైఫూన్..

**- 9 లక్షల మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలింపు -**

సావొలా పెను తుపాను గంటకు 210 కిలోమీటర్ల వేగంతో వచ్చిపడనున్న దృష్ట్యా హాంకాంగ్, చైనా దక్షిణ భాగాలు అప్రమత్తమయ్యాయి. శనివారం తెల్లవారుజామున సౌలా టైఫూన్ దక్షిణ చైనాలో ల్యాండ్‌ఫాల్ చేసింది. నష్టం చాలా తక్కువగా ఉందన్నారు. దాదాపు 900,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన తరువాత, హాంకాంగ్, తీరప్రాంత ప్రధాన భూభాగంలోని కొన్ని ప్రాంతాలు వ్యాపారం, రవాణా నిలిపివేశారు.

ఇంతలో, తైవాన్ రెండవ టైఫూన్ హైకూయ్ గురించి శనివారం హెచ్చరిక జారీ చేసింది, ఇది ఆదివారం ద్వీపం మీదుగా వెళుతుందని భావించి, మధ్య చైనా తీరానికి వెళ్లే ముందు. ఉదయం 3:30 గంటలకు హాంకాంగ్‌కు దక్షిణంగా ఉన్న జుహై నగరం యొక్క అవతలి జిల్లాలోకి శక్తివంతమైన తుఫాను 17 కిలోమీటర్ల వేగంతో గ్వాంగ్‌డాంగ్ తీరం వెంబడి నైరుతి దిశలో కదులుతున్నందున బలహీనపడిందని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ యొక్క వాతావరణ బ్యూరో తెలిపింది. గంటకు (10 మైళ్లు), విమానాలు మరియు సబ్‌వే మరియు రైలు రైలు సేవలను పునఃప్రారంభించమని హాంకాంగ్‌ను



ప్రేరేపిస్తుంది. శుక్రవారం నాడు, గ్వాంగ్‌డాంగ్‌లోని 780,000 మంది ప్రజలు ప్రమాదంలో ఉన్న ప్రాంతాల నుండి తరలించబడ్డారు, అలాగే పొరుగున ఉన్న ఫుజియాన్ ప్రావిన్స్‌లో 100,000 మంది ఇతరులు కూడా ఉన్నారు. 80,000 కంటే ఎక్కువ ఫిషింగ్ ఓడలు ఓడరేవుకు తిరిగి వచ్చాయి.

## అణ్వాయుధ సామర్థ్యమున్న క్షిపణులను మోహరించి కలకలం రేపుతున్న రష్యా

రష్యా అడ్వాన్స్ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను మోహరించిందని రోస్కోస్మోస్ స్పేస్ ఏజెన్సీ చీఫ్ యూరి బోరిసోవ్ తెలిపారు. తమ శత్రువులు ఏదైనా దుస్సాహసానికి పాల్పడాలంటే రెండు సార్లు ఆలోచించుకోవాల్సి వచ్చేలా చేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రష్యా అణ్వాయుధ సామర్థ్యమున్న సర్మత్ క్షిపణులను మోహరించింది. పూర్తి యుద్ధ సన్నద్ధతతో వీటిని మోహరించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై మరిన్ని వివరాలు తెలపలేదు. రష్యాలో ఉన్న



అడ్వాన్స్ ఆయుధాలలో సర్మత్ ఒకటి. అనేక న్యూక్లియర్ ఆయుధాలను వాడుతూ శత్రువులపై అది దాడి చేయగలదు. తమ దేశాన్ని బెదిరించే ప్రయత్నాలు చేసేవారికి, తమ గురించి దురుసుగా మాట్లాడేవారు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని పుతిన్ గతంలో చెప్పారు. రష్యాను సర్మత్ సురక్షితంగా ఉంచడానికి తోడ్పడుతుందని గుర్తుచేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు మొదటి నుంచి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయినప్పటికీ వెనక్కుతగ్గడం లేదు.

## చైనా ఆర్థిక వ్యవస్థ టైమ్‌బాంబ్‌లా పేలిపోనుందా?

గత ఆరునెలలుగా చైనా ఆర్థిక వ్యవస్థకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. దేశ వృద్ధి రేటు తగ్గిపోవడం, రికార్డు స్థాయిలో నిరుద్యోగం, తగ్గిన విదేశీ పెట్టుబడులు, ఎగుమతులు క్షీణించడం, కరెన్సీ బలహీనపడడం, రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంలో కూరుకుపోవడం వంటివి అందుకు కారణం. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా ఆర్థిక వ్యవస్థను "టిక్కింగ్ టైమ్ బాంబ్" (పేలిపోనున్న టైమ్ బాంబు)గా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభిప్రాయపడ్డారు. దేశంలో అసంతృప్తి తీవ్రస్థాయిలో పెరిగిపోతోందన్నది ఆయన మాటల వెనక ఉన్న ఉద్దేశంగా చెబుతున్నారు. అందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం గట్టిగానే సమాధానమిచ్చారు. తమ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన సామర్థ్యంతో బలమైన శక్తిగా ఉందని బైడెన్ వాదనలను సమర్థంగా తిప్పికొట్టారు. అయితే, వీరిద్దరిలో ఎవరు చెబుతున్నది నిజం? అంటే కచ్చితమైన సమాధానం దొరక్కపోవచ్చు. ఇప్పటికిప్పుడు పతనమయ్యే అవకాశం లేనప్పటికీ, భారీ సవాళ్లనే ఎదుర్కొంటోంది చైనా.

### రియల్ ఎస్టేట్ సంక్షోభం

సెంట్రల్ చైనాలో స్థిరాస్తి రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కొద్దిరోజుల కిందటి వరకూ మొత్తం సంపదలో రియల్ ఎస్టేట్ రంగం వాటా మూడో వంతు. ప్రైవేటైజేషన్‌తో డెవలపర్లు దూసుకుపోవడంతో గత రెండు దశాబ్దాలుగా ఈ రంగం బాగా పుంజుకుంది. కానీ, 2020లో కరోనా మహమ్మారితో సంక్షోభం తలెత్తింది. ప్రపంచాన్ని కుదిపేసిన కరోనాతో పాటు జనాభా తగ్గిపోవడం కూడా ఇళ్ల నిర్మాణానికి అంత కలిసిరాలేదు. అమెరికాలో 2008 నాటి సంక్షోభ పరిస్థితులు దేశంలో తలెత్తవచ్చని భయపడిన ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వ్యాపారుల రుణ పరిమితుల్లో మార్పులు తెచ్చింది. దీంతో డెవలపర్లు బిలియన్ల మేర అప్పులు చేసి వాటిని తిరిగి చెల్లించలేదు. ఇప్పుడు ఇళ్లకు డిమాండ్ తగ్గిపోయి ఆస్తి ధరలు దారుణంగా పడిపోయాయి. మూడేళ్లు అమల్లో ఉన్న కరోనా కఠిన నిబంధనలు ఇళ్ల యజమానులను ఆర్థికంగా దెబ్బతీశాయి. వారు పేదలైపోయారు. చైనాలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులపై తీవ్ర ప్రభావం పడింది" అనివెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ నాటిక్సిస్ చీఫ్ ఆసియా ఎకనమిస్ట్ అలీసియా గర్సియా చెప్పారు. "ఇంతకుముందు వరకూ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం, లేదా తక్కువ వడ్డీకి బ్యాంకులో డబ్బులు దాచుకోవడం కంటే స్థిరాస్తిపై పెట్టుబడులు పెట్టడం ఉత్తమమని భావించేవారు" అని ఆమె అన్నారు.

చైనాలో కోవిడ్ తర్వాత భారీగా డబ్బులు ఖర్చు చేసినట్లుగా ఇప్పుడు ఖర్చు చేసే పరిస్థితులు లేవు. అలాగే, తిరిగి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితులు కూడా లేవు. చైనాలో కఠినంగా అమలైన జీరో కోవిడ్ విధానం తర్వాత చైనీయులు విపరీతంగా ఖర్చు చేశారని గర్సియా చెప్పారు. కానీ, ఇళ్ల ధరలు పతనం కావడంతో తమ ఆస్తి విలువ తగ్గిపోతోందని తెలిసి, ఇప్పుడు వీలైనంత సొమ్మును పొదుపు చేయాలని నిర్ణయించుకున్నారు" అని ఆమె అన్నారు. ఇళ్ల ధరలు తగ్గిపోవడమే కాకుండా, దేశంలోని పలు స్థానిక ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న రుణ సమస్యలు కూడా సమస్యను మరింత తీవ్రతరం చేశాయి. బిలియన్ డాలర్ల సంపదలో డెవలపర్లకు భూములు అమ్మడం ద్వారా వచ్చినది మూడో వంతు ఉంటుందని అంచనా. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ భారీ లోటు భర్తీ అయ్యేందుకు కొన్నేళ్ల సమయం పడుతుందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు.

### ఆర్థిక నమూనాలో డొల్లతనం

రియల్ ఎస్టేట్ సంక్షోభం చైనా ఆర్థిక వ్యవస్థలోని డొల్లతనాన్ని కూడా బహిర్గతం చేసింది. గత 30 ఏళ్లుగా చైనా రోడ్లు, వంతెనలు, ఫ్యాక్టరీలకు రైల్వే లైన్లు, ఎయిర్‌పోర్టులు, ఇళ్లు వంటి నిర్మాణాల ఆధారిత వృద్ధి రేటును నమోదు చేస్తూ వచ్చింది. కానీ, ఆయా నిర్మాణాల బాధ్యత అక్కడి స్థానిక ప్రభుత్వాలదే. నిర్మాణాల ఆధారితమైన ఈ ఆర్థిక వృద్ధి నమూనా గాడి తప్పిందని, అలంకారప్రాయంగా మారిందనే అభిప్రాయాలు ఆర్థిక వేత్తల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన అక్కడి స్థానిక ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్యక్రమాల కోసం ఈ ఏడాది భారీగా భూములు విక్రయించి నిధులు సమకూర్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. దానికి బదులుగా ప్రజలకు ఉపయోగపడేలా నిధులు ఖర్చు చేసే ఇతర మార్గాలను కనుగొనాల్సిన అవసరం ఉంది.

పాత నమూనా పనికి రాదు. కాబట్టి వృద్ధిపై మరింత దృష్టి పెట్టేందుకు బలమైన సంస్థాగత, నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం" అని ఆర్థికరంగ నిపుణులు అంటున్నారు. ఉదాహరణకు, అమెరికా, యూరప్‌కి దీటుగా చైనా తన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆర్థిక రంగాన్ని ప్రోత్సహించాలనుకుంటే, మొదట చైనా ప్రభుత్వం తన నియంత్రణను తగ్గించుకోవాల్సి ఉంటుంది. అలాగే, ప్రైవేట్ రంగానికి భారీ ప్రయోజనాలు కల్పించాల్సి ఉంటుంది. కానీ, వాస్తవానికి అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఆర్థిక రంగంపై మరింత పట్టుబిగిస్తోంది చైనా ప్రభుత్వం. అలాగే, విదేశీ బ్యాంకుల విధానాలను తప్పుబడుతోంది. అలీబాబా వంటి భారీ సంస్థలపై విరుచుకుపడుతోంది. భారీగా పెరిగిపోతున్న నిరుద్యోగం రూపంలోనూ అది స్పష్టంగా కనిపిస్తోంది. చైనాలో కోట్లాది మంది చదువుకున్న యువతీయువకులు మంచి ఉద్యోగాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.

జులై లెక్కల ప్రకారం, 16 ఏళ్ల నుంచి 25 ఏళ్ల మధ్య వయసున్న యువత రికార్డు స్థాయిలో దాదాపు 21.3 శాతం మంది ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. ఆ మరుసటి నెలలోనే అధికారులు లెక్కలు ప్రచురించడం మానేస్తున్నట్లు ప్రకటించారు. ఇంత భారీ సంఖ్యలో దేశ ప్రజలను శ్రామిక శక్తిగా మార్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఇది కఠినమైన కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకి నిదర్శనమని ఆర్థిక నిపుణుడు ప్రొఫెసర్ ఫటన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు సాగుతున్నప్పుడు ఎవరికీ ఇబ్బంది లేదు. కానీ, జీరో కోవిడ్ పేరుతో మూడేళ్ల కఠిన నిబంధనలు అనుభవించిన తర్వాత, ఉద్యోగం కోసం తీవ్ర ఇబ్బందులు, ఇళ్ల విలువ భారీగా పడిపోవడం వంటి ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థ మందగమనం అంత తేలికైన విషయమేమీ కాదు. అలాంటప్పుడు బైడెన్ చెప్పిన "టిక్కింగ్ టైమ్ బాంబ్" వాదన సరైనదేమోనని కూడా అనిపిస్తుంది. ఆర్థిక వ్యవస్థ పతనం దేశ పౌరుల్లో అసంతృప్తికి కారణమవ్వొచ్చు. లేదంటే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలనే ఉద్దేశంతో విదేశీ వ్యవహారాలకు సంబంధించి ప్రమాదకర నిర్ణయాలు తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఇవన్నీ ప్రస్తుతం ఊహాగానాలే అవ్వొచ్చు. చైనా గతంలో ఇలాంటి చాలా సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం చైనా నాయకత్వం మాత్రం కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటోందన్నది సుస్పష్టం.

# టిడిపి హయాంలో పూర్తయిన ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల వివరాలు ఇవి..

| | | |
|---|---|---|
| గుండ్లకమ్మ-98% | గండికోట లిఫ్ట్ -95% | SRBC - 93% |
| పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ -92% | తోటపల్లి - 91% | తాడిపూడి - 85% |
| వెంకటనగరం పంపింగ్ స్కీం -78% | | చిత్రావతి - 77% |
| వంశధార - 76% | వెలిగొండ -74 % | పోలవరం -72% |
| పులివెందుల బ్రాంచ్ కెనాల్ - 72% | వంశధార - నాగావళి అనుసంధానం - 74% | |
| సిద్ధాపురం లిఫ్ట్ -67% | సోమశిల - 61% | చింతలపూడి లిఫ్ట్ -55% |
| మహేంద్రతనయ - 46% | తారకరామ - 44% | గజపతినగరం బ్రాంచ్ కెనాల్ - 40% |
| హంద్రీనీవ ఫేజ్ 1 -84% | హంద్రీనీవ ఫేజ్ 2 -75% | గాలేరు నగిరి ఫేజ్ 1 -81% |
| గాలేరు నగిరి ఫేజ్ 2 -26% | | |




## నీ హయాంలో ఎంత పని జరిగిందో
## చెప్పే దమ్ముందా జగన్ రెడ్డి?

